ఊహా చిత్రాలు

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం, 10 అక్టోబర్ 2025 | 8 పేజీలు

హామీలు హుష్ కాకీ!

- యుసిఐఎల్ అధికారుల మాటలకు అర్థాలే వేరులే
- అంతర్జాతీయ స్థాయిలో వైద్యశాల
- అంతే స్థాయిలో పిల్లలకు కార్పొరేట్ పాఠశాల
- ఎటు చూసినా చూడ చక్కని రహదారులు
- ఆహ్లాదాన్ని నింపే చక్కటి పార్కులు
- పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం

విశాలాంధ్ర- పులివెందుల: ఆడువారి మాటలకు అర్థాలు వేరులే అన్నది సినిమా గేయం.. కానీ యురేనియం అధికారుల హామీలకు కూడా అర్థాలు వేరుగా ఉంటాయి. యురేనియం ప్రాజెక్ట్ ప్రారంభం దశలో అధికారులు ఇచ్చిన హామీలు ఇప్పటికీ ఒక్కటంటే ఒక్కడి కూడా నెరవేరలేదు. పులివెందుల నియోజకవర్గం వేముల మండలం మబ్బు చింతల పల్లె పంచాయితీ పరిధిలో ఎం తుమ్మలపల్లి సమీపంలో యురేనియం నిల్వలను గుర్తించారు. ఈ క్రమంలో అప్పటి సూపరిండెంట్ మధుసూదన రావు ఆధ్వర్యంలో యురేనియం ప్రాజెక్టు ప్రాజెక్టు నిర్మాణానికి అంకురార్పణ చేశారు. 2005 సంవత్సరంలో ప్రాజెక్ట్ పనులకు శ్రీకారం చుట్టారు. అప్పట్లో ఈ ప్రాజెక్టు నిర్మాణం పై తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. యురేనియం నిర్మాణాలను అడ్డుకునేందుకు మానవ హక్కుల వేదిక, పౌర హక్కుల కమిటీ, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు పెద్ద ఎత్తున ఉద్యమాలకు నాంది పలికారు. వివిధ రూపాలలో ధర్నాలు, ఆందోళనలు, తనలు చేపట్టారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం యురేనియం వ్యతిరేక ఉద్యమాన్ని అణచివేసింది. అప్పట్లో ప్రజా వ్యతిరేకతను మళ్లించేందుకు యూసిఐఎల్

తరువాయి 2లో



పనులు చేసినా బిల్లులు రాక

- ఆర్థికంగా నష్టపోతున్న వైనం
- లబోదిబో మంటున్న కాంట్రాక్టర్లు
- కొత్త పనులు చేయడానికి నిరాకరణ
- తెలుగు తమ్ముళ్లకు సైతం నిరాశే..
- అప్పులుచేసి అభివృద్ధి పనులు
- వడ్డీకట్టలేక నడ్డి ఇరుగుతున్న బాపతు
- మా పరిస్థితి ఏమిటని తలలు పట్టుకుంటున్న కాంట్రాక్టర్లు
- ఇదీ నగరపాలక సంస్థలో జరుగుతున్న తంతు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థ పరిధి సుమారు 50 డివిజన్లో సుమారు నాలుగు లక్షల పైబడి జనాభా. నిత్యం అభివృద్ధి పనులు జరుగుతూనే ఉంటాయి. అయితే అక్కడ పనిచేస్తున్న సివిల్ కాంట్రాక్టర్లు సకాలంలో బిల్లులు అందక ఆర్థికంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన పనులకు బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వేరే సివిల్ వర్క్‌లకు సంబంధించి టెండర్‌లలో పాల్గొన్నప్పటికీ అప్పులు చేసి కొత్త పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు వెనుకడుగు వేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టర్లు నూతన ఉత్సాహంతో ముందుకెళ్లారు. కూటమి ప్రభుత్వం దసరా కానుకగా ఐదు నుండి 10లక్షల లోపు వారికి బిల్లులు చెల్లిస్తామని చెప్పడంతో సంతోషపడ్డారు. అయితే మళ్లీ దసరా వచ్చింది కానీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రకటన ప్రకారం చూస్తే ఇంతవరకు ఒక్క రూపాయి కూడా బిల్లులు కాలేదని వాపోతున్నారు.

తరువాయి 2లో

నిర్దేశిత లక్ష్యంతో అభివృద్ధి

- కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యం మేరకు.. పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారుల ను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జీఎస్ డబ్ల్యుఎస్ సేవలు, వైద్య ఆరోగ్య సదుపాయాలు, పౌరసరఫరాల, రైతు సేవా కేంద్రాల్లో సేవలు, ఎస్సి ఎస్టీ అట్రాసిటీ పరిహారం, ఎస్సీ కార్పొరేషన్ కొనుగోలు చేసిన వాహనాల పంపిణీ, పెన్షన్ల పునః మూల్యాంకనం తదితర అంశాలపై

తరువాయి 2లో

ఆర్టీసీ డిపోను పరిశీలించిన ఎండీ

విశాలాంధ్ర-రాజంపేట: రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు గురువారం రాజంపేట ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించారు. బస్టాండ్‌లోని భవనాలు, ప్రయాణికుల కొరకు ఏర్పాటు చేసిన మౌలిక వసతుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం అమలుపై రాష్ట్రవ్యాప్తంగా సమీక్షిస్తున్నట్లు తెలిపారు.

తరువాయి 2లో

- మందుల షాపుల్లో విక్రయాల హోరు
- చూసిచూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు
- మితిమీరిన సంతృప్తికోసం అడ్డదారులు
- సుఖసంసారానికి తిలోదకాలు
- దుష్ఫలితాలంటున్న వైద్యులు

అక్కడ ఆ మాత్రల జోరు!

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల ప్రాంతంలోని పలు మందుల దుకాణాల్లో వయాగ్రా మాత్రల విక్రయాలు జోరుగా సాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలకు ఉపక్రమించకపోవడం గమనార్హం. పురుషులు తమ సెక్స్ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు వీలుగా ఈ తరహా టాబ్లెట్లను వినియోగించడం అధికమైంది. నవయువకుల నుండి వృద్ధుల వరకు ఈ బిళ్ళలు వినియోగించడం అధికంగా ఉన్నట్లు ఓ సర్వే ఇటీవల వెల్లడించడం విధితమే. ఇదే అదునుగా భావించిన ఈ ప్రాంతంలోని పలు మందుల దుకాణాల యజమానులు పలు రకాల కంపెనీలకు చెందిన వయాగ్రా మాత్రలను విక్రయిస్తూ రూ.లక్షలు అర్జిస్తున్నారు. కొంత మంది యువకులు వైద్యుల సలహా లేకుండానే వీటిని వినియోగిస్తూ మోతాదుకు మించి వాడటం కారణంగా అనారోగ్యం పాలైన ఘటనలు కూడా ఉన్నాయి. పట్టణానికి చెందిన ఇరువురు వ్యక్తులు వీటిని అధికంగా

తరువాయి 2లో

ఆలయాల అభివృద్ధికి కృషి

- జిల్లా ఎండోమెంట్ అధికారి విశ్వనాథం

విశాలాంధ్ర-సుండుపల్లె: దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథం తెలుపారు. గురువారం సుండుపల్లెలోని శివాలయం, తిమ్మసముద్రం చంద్రమౌళీశ్వర స్వామి, ఏపూరి అమ్మవారి ఆలయం, చింతలయ్య గారిపల్లె ప్రసన్న సిద్దేశ్వర స్వామి,రాగిమాను బిడికి, శంకరనాథ స్వామి, ముడుంపాడు కురవపల్లెలో పునఃర్ నిర్మాణంలో వున్న మల్లిఖార్జున స్వామి ఆలయం, మంచాలమ్మ దేవాలయం, ముడుంపాడు మంచాలమ్మ, ఆరోగ్య పురం

తరువాయి 2లో

ప్రజలకు సంతృప్తికర సేవలందించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందిం చాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికా రులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ప్రజల నుంచి వివిధ అంశాలపై సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ, మూడంచల గ్రామం, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఆసుపత్రుల సేవలు, రీ సర్వే, తదితర సేవలపై సమీక్షిస్తూ ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించాలని సూచించారు.

తరువాయి 2లో

క్లుప్తంగా

మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-కడప: విద్యార్థులు మానసిక ఒత్తిడికి దూరంగా ఉన్నప్పుడే మంచి ప్రతిభను సాధించగలరని మంచి విజయాలను చేరుకోగలరని మంచి ఫలితాలు సాధించగలరని కడప జిసిడిఓ దార్లరు ఆరోగ్య మేరీ తెలియజేశారు. నగరంలోని చిన్నచౌకు ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ అంబేద్కర్ గురుకుల కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా కార్యక్రమం నిర్వహించబడింది. క్రమబద్ధమైన జీవనశైలి, ప్రశాంతమైన దినచర్య పాటించినప్పుడే విద్యార్థులు శారీరకంగా మానసికంగా బలిష్ఠంగా ఉంటారని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ మాధవి లత పాల్గొన్నారు.

పార్కింగ్ సదుపాయాల పరిశీలనలో భూపేష్

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: కర్నూలులో ఈ నెల 16వ తేదీన జరుగు సూపర్ జీఎస్టీ.. సూపర్ సక్సెస్ భారీ బహిరంగ సభకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ హాజరవుతున్న నేపథ్యంలో అధికారులతో కలిసి వాహన పార్కింగ్ సదుపాయా లను జమ్మలమడుగు నియోజకవర్గం తెదేపా బాధ్యులు భూపేష్ రెడ్డి పరిశీలించారు. భూపేష్ అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఏపిఐఐసి చైర్మన్ రామరాజు తోపాటు కోటరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు భూమి పూజ

విశాలాంధ్ర-బద్వేలు: మున్సిపాలిటీ పరిధి 23వ వార్డు వెంగమాంబనగర్ లో గురువారం సాయంత్రం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్ రెడ్డి చేతుల మీదుగా 20, లక్షల వ్యయంతో సుమారు 130మీటర్ల సిసి రోడ్డుకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంగమాంబ నగర్ లో అనేక సంవత్సరాలుగా సీసీ రోడ్డు లేక గుంతల రహదారిలో వాహనదారులు పాదాచార్యులు వృద్ధులు, చిన్నారులు వెళ్లాలంటేనే అనేక ఇబ్బందులకు గురవుతున్నారు, విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి తక్షణమే 20 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులను వారి చేతుల మీదుగా ప్రారంభించారు, సిసి రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్ సింగసాని శివయ్య కి సూచించారు. కార్యక్రమంలో 23, వార్డు కౌన్సిలర్ షేక్ కరీముల్లా, టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళ్రెడ్డి, సింగసాని విజయ్ కుమార్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, బిజి వేముల రాజశేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

హామీలు హుష్ కాకీ!

మొదటి పేజీ తరువాయి

అధికారులు హామీల మీద హామీలు గుప్పించారు. వీటిలో యురేనియం ప్రాంత బాధితుల గ్రామాలకు సంబంధించి అంతర్జాతీయ స్థాయిలో వైద్యశాల, వారి పిల్లలు చదువుకునేందుకు అదే స్థాయిలో కార్పొరేట్ పాఠశాల, ఎటు చూసినా చూడ చక్కని రహదారులు, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పెంపకం, ఆష్లో దాన్ని నింపే చక్కటి పార్కులు ఏర్పాటు చేస్తా మని హామీ ఇచ్చారు. ఈ హామీతో విలీనం ప్రాంత బాధితుల గొంతు నొక్కేశారని కమ్యూ నిస్టు పార్టీలు ఉవ్వెత్తున ఉద్యమానికి తరలిపా రు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమాలను లెక్కచేయకుండా 2007లో తవ్వకాలను అప్ప టి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రా రంభించారు. అప్పటినుంచి ఇప్పటిదాకా యు రేనియం ప్రాజెక్టు కొనసాగుతోంది. యురేని యం ప్రాజెక్టు వల్ల అను ధార్మిక ప్రభావం వల్ల యురేనియం ప్రాంత ప్రజలు ఎన్నో రకాల ఇ బ్బందులు ఎదుర్కొంటున్నారు. కానీ యురేని యం అధికారులకు మాత్రం చీమ కుట్టినట్లు గా కూడా లేదని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి నాటి ప్రారంభ దశలో ఇచ్చిన హామీలు ఎప్పటికీ నెరవేరు తాయో దేవుడికే ఎరుక.

ప్రమాదకరస్థాయిలో టైలింగ్‌పాండ్

యురేనియం వ్యర్థపదార్థాలను నింపే టైలింగ్ పాండ్ ప్రమాదకరస్థాయికి చేరింది. చాలాకాలంకావడంతో టైలింగ్‌పాండ్ నిండి దాని దుష్ప్రభావం పంట పొలాల్లోకి చేరుతోంది. కానీ యుసిఐఎల్ అధికారులు మాత్రం అదనపు టైలింగ్‌పాండ్‌ను ఏర్పాటు చేయకుండా కాలం వెళ్లబుచ్చుతున్నారు. అదే టైలింగ్ పాండ్‌ను ఎత్తు పెంచేందుకు ప్రయత్నంచేస్తున్నారు. ఇటీవల టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి టైలింగ్‌పాండ్ విషయంలో జోక్యం చేసుకున్నారు. అదనపు టైలింగ్‌పాండ్‌ను ఏ ర్పాటు చేయాలని లేదంటే తాను యుసిఐఎల్ పనులు అడ్డుకుంటానని అధికారులను హె చ్చరిస్తూ ఆ మేరకు మీడియా ఎదుట ప్రకటన చేశారు. మరి యుసిఐఎల్ అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచిచూద్దాం.

ఆలయాల అభివృద్ధికి కృషి

మొదటి పేజీ తరువాయి

వెంకటేశ్వర స్వామిదేవాలయం, చిన్న బిడికి శ్రీరామ్ బాలాజీ స్వామి దేవాలయం, పెదినేని కాల్వ కస్తూరమ్మ, మడితాడు చిన్నక్కమ్మ, పెద్దక్కమ్మ ఆలయాలను సందర్శించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఇందులో భాగంగా దేవాలలో జరుగుతున్న పూజలు, దూప దీప నైవేద్యాల పై ఆలయ అర్చకులను ఆరా తీశారు. సుండుపల్లె శివాలయంలో ఇటీవల వర్షాలకు కూలిన ప్రహరీ నిర్మాణం, విరుపాక్ష, చెన్నకేశవ స్వామి ఆలయాల నూతన ధ్వజ స్థంబాల ఏర్పాటుకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు విన్నవించారు. దీంతో దెబ్బతిన్న, కూలిన ప్రహరీ గోడలను పరిశీలించారు. వీటికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఆలయాల పరిశీలనలో నారాయణ స్వామి పాల్గొన్నారు.

ప్రజలకు సంతృప్తికర సేవలందించాలి: కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమంలో పెండింగ్ పనులు ఏమైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రులలో మందుల కొరత ఉండరాదని, ఈ- ఔషధీలో మందుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. వ్యవసాయంపై సమీక్షిస్తూ ఈ-పంట వివరాలు నమోదు చేసి పౌరసరఫరాల శాఖ ద్వారా బియ్యం సేకరణ జరగాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతుల పింఛన్లకు సంబంధించి అప్పీళ్ల పై వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులకు ఆయా శాఖల అంశాలకు సంబంధించి తగు సూచనలు జారీ చేశారు. మూడంచెల గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బోధనేతర పనులు బహిష్కరిస్తూ మెమోరాండం

విశాలాంధ్ర-రాయచోటి: మితిమీరిన బోధనేతర కార్యక్రమాల వలన బోధనా సమయం హరించుకుపోతున్నదని, ఉపాధ్యాయులకు కూడా బోధనపై ఆసక్తి తగ్గిపోయే విధంగా బోధనేతర కార్యక్రమాలు పెరిగిపోయాయని ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని ఫ్యాప్టో జిల్లా చైర్మన్ జాబిర్, సెక్రెటరీ జనరల్ గఫార్ ఖాన్ డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బోధనేతర పనులు బహిష్కరణ మెమోరాండంను అన్నమయ్య జిల్లా గౌరవ కలెక్టర్‌కి సమర్పించడం జరిగింది. వారు మాట్లాడుతూ పలు ధఫాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా, ఏమాత్రం పట్టించుకోనందున అక్టోబర్ 7వ తేదీ విజయవాడ ధర్నా చౌక్ నందు ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగిన పోరుబాట కార్యక్రమంలో బోధనేతర పనులను 2025 అక్టోబర్ 10వ తేది నుండి బహిష్కరించాలని, విద్యాశక్తి, జీఎస్టి 2.0 లాంటి సీజనల్ ప్రచార కార్యక్రమాలను గాని చేపట్టబోమని తెలియజేశారు. రాష్ట్ర ఫ్యాప్టో ఇచ్చిన పిలుపు మేరకు బహిష్కరణ కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని తద్వారా తమ హక్కులు సాధించుకోవాలని ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో కో-చైర్మన్లు శివారెడ్డి, సిబాతుర్రహ్మాన్, మహమ్మద్ ఇలియాస్, కోశాధికారి జాఫరుద్దీన్ డిప్యూటీ సెక్రెటరీ జనరల్ హరిబాబు, ఫ్యాప్టో నాయకులు సురేంద్రరెడ్డి, టి.శివారెడ్డి, రెడ్డయ్య, దావుద్దీన్, అంజద్ బాషా, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పనులు చేసినా.. బిల్లులు రాక

మొదటి పేజీ తరువాయి

కార్పొరేషన్‌లలో పనిచేస్తున్న కాంట్రాక్టర్లకు సంబంధించి చిన్న చిన్న బిల్లులు సంక్రాంతి కానుకగా ఇస్తున్నామని పత్రికలలో వచ్చింది చూసి సంతోషపడ్డామే కానీ అది కూడా ఆశ నిరాశల మిగిలి పోయిందన్నారు. పలుమార్లు అధికారులను అడిగినప్పటికీ స్పందన కరువైనన్నారు. మరి కొంతమంది కాంట్రాక్టర్లు వడ్డీలు తీసుకొచ్చి పనులు చేసిన వారు చేసిన పనికి బిల్లులు కాక తెచ్చుకున్న అప్పుకు వడ్డీలు కూడా కట్టలేని స్థితిలో ఉన్నామని పలువురు కాంట్రాక్టర్లు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంతో మన ప్రభుత్వమే కదా బిల్లులు చేసుకోవచ్చు అన్న భావనతో పనిచేసిన తమ్ముళ్లు కూడా నిరాశతో ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే పలు అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచినప్పటికీ టెండర్లలో పాల్గొన్న కాంట్రాక్టర్లు సకాలంలో పనులు చేయలేక పోవడంతో టెండర్లు రద్దుచేసి మళ్లీ టెండర్లు పిలవాలని భావనలో అధికారులు ఉన్నట్లు తెలుస్తుంది. సకాలంలో బిల్లులు కాకపోతే చేసిన అప్పుకు వడ్డీలు కట్టలేక ఇటు మళ్లీ కొత్త పనులు చేయలేక మా పరిస్థితి ఏమిటని కాంట్రాక్టర్లు తలలు పట్టుకుంటున్నారు. ఒక వైపు టెండర్లు వేసి పనులు చేయలేనందుకు అధికారులు బ్లాక్ లిస్టులో పెడతారేమోనని భయాందోళనలో ఉన్నారు. ఇకనైనా కార్పొరేషన్ ఉన్నతాధికారులు, చైర్మన్, కౌన్సిల్ చొరవ తీసుకొని అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేయాల్సిన అత్యవసరముంది.

అక్కడ ఆ మాత్రల జోరు

మొదటి పేజీ తరువాయి

వినియోగించి సైడ్ ఎఫెక్ట్స్ వచ్చి ఆరోగ్యం దెబ్బతిన్న వృత్తాంతాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు. వాస్తవానికి సెక్స్ సామర్థ్యం పెరిగేందుకు నిపుణులైన వైద్యుల సలహాల మేరకే ఇలాంటి మాత్రలను వినియోగించాల్సి ఉంటుంది. అయితే క్షేత్రస్థాయిలో మందుల షాపుల యజమానులు చాటుమాటుగా రూ.50 మొదలు రూ.వందల్లో ఈ మాత్రలను అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. వీటి విక్రయాలకు అనుమతి లేకపోవడంతో దుకాణాల యజమానులు చాటుమాటుగా వీటిని వినియోగదారులకు ఇవ్వడం కనిపిస్తోంది. ఈ మాత్రలు వాడిన కొందరికి శస్త్ర చికిత్సలు చేయాల్సిన అగత్యం ఏర్పడిన ఘటనలు కూడా ఉన్నాయని మరికొందరు వైద్యులు గుర్తు చేస్తున్నారు. రాష్ట్రంలో కొంతమంది వీటిని అధికంగా వినియోగించి గుండెపోటుకు గురై మరణించిన వృత్తాంతాలు కూడా ఉన్నట్లు ఇంకొందరు డాక్టర్లు చెబుతున్నారు. యువతపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఇలాంటి మాత్రల కారణంగా సమాజానికి నష్టం కలుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్న విమర్శలు ఉన్నాయి. దుకాణాలను తనిఖీలు చేసిన సమయంలో అవకతవకలు బహిర్గతం అవుతున్నప్పటికీ అధికారులుచూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం వెనుక అవినీతి దాగి ఉందని, తాము ప్రతినెల మామూళ్లు సమర్పించుకుంటున్నామని వాటియజమానులు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నాడం ప్రజలు చేసుకున్న కర్మ కాబోలు.. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఉన్నట్లా.. లేనట్లా.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో తిష్ట వేసిన అధికారులు ఉన్నంతవరకు పరిస్థితిలో మార్పు ఉండదని చెప్పవచ్చు. ప్రధమ చికిత్స కేంద్రాల నిర్వహకులు, మందుల దుకాణాల యజమానులు ఎవరికి వారు ఇష్టా రీతిగా వ్యవహరిస్తున్నప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వేగంగా స్పందించకపోవడం ఆ శాఖ పనితీరుకు తార్కాణంగా భావించవచ్చు.. వయాగ్రాతో గుండెపోటు.. డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి హెచ్చరిక.. వయాగ్రా మాత్రలు వినియోగించడం ద్వారా తల, ఛాతిలో నొప్పి రావడం, విరేచనాలుకావడం, బీపీ తగ్గడం వంటి పరిణామాలు ఉత్పన్నమవుతాయని అలాగే గుండెపోటుకు గురయ్యే ఆస్కారం కూడా ఉందని స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు శ్రీనాథ్ రెడ్డి హెచ్చరించారు. ఈ మాత్రల వినియోగంతో ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం ఉంటుందని ఆయన తెలిపారు.

నిర్దేశిత లక్ష్యంతో అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్. డా.శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ అదితి సింగ్ హాజరయ్యారు. సిఎస్ వీసీ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, జీఎస్‌డబ్ల్యుఎస్ విభాగం యొక్క 3 అంచెల నిర్మాణం పూర్తి చేయాలన్నారు.సిజనల్ వ్యాధులు, డ్రగ్స్ పంపిణీ, ఆసుపత్రులలో పారిశుధ్యం, ఆసుపత్రులలో రోగ నిర్ధారణ సేవలపై దృష్టి సారించాలన్నారు. కొత్త స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ, రైతు సేవా కేంద్రాల తనిఖీ , రైస్ మిల్లులకు ట్యాగింగ్ మరియు తనిఖీ లు నిర్వహించాలన్నారు ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పురోగతి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రిలీఫ్ మొత్తం చెల్లింపులు చేపట్టాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ కొనుగోలు చేసిన వాహనాల పంపిణీ,పెన్షన్ల పునః మూల్యాంకనం వంటి మొదలైన అంశాలపై జిల కలెక్టర్ జిల్లా అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో సీపీఓ హాజరయ్య,జెడ్పీ సీఈవో ఓబులమ్మ,మెప్మా పిడి కిరణ్ కుమార్,సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి,ఇతర జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోను పరిశీలించిన ఎండీ

మొదటి పేజీ తరువాయి

ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోళ్లకు ముందే స్త్రీ శక్తి పథకం అమలు కావడంతో ఒకసారిగా ప్రయాణికుల సంఖ్య అధికమైందని, దీనిపై అధికారులు మరియు బస్సు డ్రైవర్లు, కండక్టర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అద్దె బస్సు డ్రైవర్ పై దాడి గురించి ప్రశ్నించగా వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని, సాధారణ డ్రైవర్లతో పాటు అద్దె బస్సు డ్రైవర్ల పై కూడా తాము బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్లను పరిశీలించి శిథిలావస్థలో ఉన్న బస్టాండ్లను తొలగించి తిరిగి పునర్నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అలాగే లోతట్టు ప్రాంతాలలోని బస్టాండ్లు ఎత్తు పెంచి నీరు నిలవకుండా చూస్తున్నామని అన్నారు. కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికుల వేతనాల పెంపు విషయంపై కమిటీ వేశామని తెలిపారు. పార్లమెంటు కేంద్రమైన రాజంపేట నుంచి సుదూర ప్రాంతాలకు వెళ్లే బస్సులను అధికారులతో చర్చించి తిరిగి పునరుద్ధరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.

కనీస వేతనం అమలు చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనులు చేస్తున్న గ్రీన్ అంబాసిడర్ క్లాప్ మిత్రలకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని క్లాప్ మిత్రలతో సంబంధం లేని అదనపు పనులు చేయించ రాదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు. సాంబశివ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటి చెత్త సేకరణ, పారిశుధ్యం, వాటర్ సప్లై, స్ట్రీట్ లైట్స్ తదితర పనులు చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు జీవో నెంబర్ 680 ప్రకారం కనీసం రూ.10 వేలు వేతనం చెల్లించాలని, బకాయిలు చెల్లించాలని,కార్మికులు మరణిస్తే మట్టి ఖర్చులు ఇవ్వాలని, రాజకీయ కారణాలతో ఎవరినీ తొలగించరాదని హైకోర్టు గత ప్రభుత్వాన్ని ఆదేశించిందని అన్నారు. కానీ ప్రభుత్వాలు మారిన ప్రతి సందర్భంలో దినదిన గండం నూరేళ్ల ఆయుషులా గ్రీన్ అంబాసిడర్ల దుస్థితి ఉందన్నారు. జీతం పెంచలేదు సరికదా కేంద్ర ప్రభుత్వ పుణ్యమా అని గత ప్రభుత్వం గ్రీన్ అంబాసిడర్లకు చెల్లించే జీతాలను పంచాయతీలకు బదలాయించారని, దీంతో వేధింపులు పెరిగాయని తెలిపారు. రాజకీయ తొలగింపులు, వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు.ఉద్యోగభద్రత కల్పించాలని, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలనికోరారు.ప్రజారోగ్యం కోసం గ్రీన్ అంబాసిడర్ క్లాప్ మిత్రలు చేస్తున్న పనిని గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని పై సమస్యలపై జిల్లా పంచాయతీ అధికారిని కలిసి సమస్యలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేస్తామన్నారు. రెడ్డయ్య, నర్సింహులు, రెడ్డప్ప, వెంకటరమణ, నరసింహ, శాంతి కుమారి,అంజనమ్మ, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఖరికి నిరసనగా బోధనేతర కార్యక్రమాల బహిష్కరణ

- ఫ్యాప్టో ఎర్రగుంట్ల మండల శాఖ

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: ఈ విద్యా సంవత్సరం నుండి ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేస్తామన్న అధికారులు, బోధన తప్ప అన్ని పనులు చేయిస్తున్నారని ఎర్రగుంట్ల మండలం ఫ్యాప్టో నాయకులు జి.రంగయ్య, పి.ఓబులేసు, ఎం ప్రతాపరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు గురువారం ఎర్రగుంట్ల మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్కు ఓ వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయులుగా విద్యార్థులకు బోధన మాత్రమే చేస్తామని, బోధ నేతర కార్యక్రమాలను రేపటి నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆ వినతిపత్రంలో తెల్పి చెప్పారు. ఉపాధ్యాయునికి స్వేచ్ఛ లేకుండా 'పనుల సంకెళ్లు'వేయడంతో ఆవేదనకు గురిఅవుతున్నారని తెలిపారు. రికార్డులు, రిపోర్టుల పని తొలగిస్తే స్వేచ్ఛగా బోధన చేస్తారని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ఆరంభం నుండి అనేకసార్లు గూగుల్ ఫారం నింపాలని ఆదేశించడం, యోగాంధ్ర కార్యక్రమ ఫోటోలు అప్ లోడ్ చేయడం, కార్యక్రమ నివేదిక సమర్పించడం, మెగా పిటియం పేరుతో కమిటీలు ఏర్పాటు చేయడం, విద్యార్థులకు అందించే కిట్లను తల్లిదండ్రులతో బయోమెట్రిక్ ద్వారాచరవానికి వచ్చే ఓటీపీ ద్వారా అందించినట్లు ధృవీకరణ చేయడం, మధ్యాహ్న భోజన పథకం ఫోటోలు అప్ లోడ్ చేయడం, రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయడం, గ్రీన్ పాస్ పోర్ట్ ద్వారా విద్యార్థులకు మొక్కలు సరఫరా చేయడం, వాటి పెరుగుదలను నమోదు చేయడం, స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఫోటో లు అప్లోడ్ చేయడం, హెూలీ స్టిక్ కార్డులు రూపొందించడం, ఆన్ లైన్ కోర్సులు, శిక్షణ కార్యక్రమాలలో పాల్గొనడం, గుడ్లు, చిక్కీలవివరాలు ధృవీకరించడం, క్లస్టర్ నుండి సన్న బియ్యం తెచ్చుకోవడం, బ్యాగ్ యొక్క క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం వంటి పనులతో ఉపాధ్యాయులకు మానసిక ప్రశాంతత లేకుండా చేస్తున్నారని ఆ వినతి పత్రంలో వాపోయారు. పర్యవేక్షణ అధికారులతో పర్యవేక్షణ చేయకుండా ప్రతి అంశాన్ని ఆన్ లైన్ చేయాలని ఆదేశించడం ఉపాధ్యాయులను వేధించడమేనని వారు ఆ వినతిపత్రంలో గుర్తు చేశారు. అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 12వ పిఆర్ సి కమిటీ ఏర్పాటు, ఆర్థిక బకాయిలు, నాలుగు పెండింగ్ డిఎలు మంజూరు, పెన్షన్ సౌలభ్యాలు సకాలంలో మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దీపావళి అనంతరం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు ఆ వినతి పత్రంలో హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, మండల ఫ్యాప్టో నాయకులు షేక్షావలి, శివరామిరెడ్డి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: ఏపీ ఎంఎస్ సర్వాపురంను సందర్శిచి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంగ్లీష్ బోధన సరళతరం చేయాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 164 మోడల్ స్కూల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని కానీ అప్పటినుండి సరైన సర్వీస్ రూల్స్ లేక మోడల్ స్కూల్లో పనిచేసే ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సర్వీస్ రూల్సను అమలు పరచాలని, మోడల్ స్కూల్ లోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయసును 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు పెంచాలని, ఏపీ మోడల్ స్కూల్లో 18 మంది ఉపాధ్యాయులు మరణిస్తే వారి కుటుంబాలకు కారుణ్య నియామకాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు వెంటనే నియామక ప్రక్రియ చేపట్టాలని, అదేవిధంగా తెలుగు హిందీ టీజీటీలను పిజిటిలుగా అప్గ్రేడేషన్ చేయాలని ఏపిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి.సౌజన్య, నాయకులు సుబ్రహ్మణ్యం, మునిరత్నం, జయకుమార్ ,హరి, బాలి రెడ్డి, సుబ్బరాయుడు, దిలీప్, సర్పంచులు, చంద్ర సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.

దేవాలయాల అక్రమణల భూముల స్వాధీననికి చర్యలు

విశాలాంధ్ర-సుండుపల్లె: జిల్లాలో ఆక్రమించుకున్న దేవాలయాల భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథం తెలిపారు. సుండుపల్లెకు సమీపంలో రెవెన్యూ ఆర్ఎస్ఆర్, దేవదాయ శాఖ రికార్డుల ప్రకారం 2127సర్వే నంబర్లో సుండుపల్లెమ్మ దేవతకు చెందిన అక్రమణలకు గురయిన 4.40ఎకరాల మాన్యం భూములను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుండుపల్లెమ్మ దేవత పేరుతో దేవాదాయ శాఖ లో రిజిస్టర్ అయిన భూముల కోసం కొంతకాలం క్రితం సి అరుణ అనే మహిళ పేరుతో దేవాదాయ శాఖ నిరభ్యంతర పత్రం కోసం దరఖాస్తు చేయగా తాము తిరస్కరించామని తెలిపారు. ప్రస్తుతం ఈ భూమి తొమ్మిది మంది పేర్లతో రెవెన్యూ రికార్డులలో ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. వీటిపై రెవెన్యూ డివిజనల్ అధికారికి అప్పీల్ చేశామని త్వరలో నోటీసులు వస్తాయన్నారు. అవసరమైతే దేవాదాయ శాఖ ట్రిబ్యునల్లో కూడా అప్పీల్ చేయడానికి వెనుకడుగు వేయమని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 59మందికి నోటీసులు జారీ చేశామని పేర్కొన్నారు.

వైసీపీ అరాచకాలు కూటమి ప్రభుత్వంలో సాగనివ్వం

- ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అనిత దీప్తి

విశాలాంధ్ర-రాజంపేట: వైసీపీవి దిగజారుడు రాజకీయాలని, వారి అరాచకాలు కూటమి ప్రభుత్వంలో సాగనివ్వమని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అనిత దీప్తి తెలిపారు. వైసీపీ నేతలు అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడంపై గురువారం టిడిపి దళిత నేతలు ఆర్ఎస్ రోడ్డు నుంచి ఆర్అండ్బి బంగ్లా వరకు ర్యాలీ చేపట్టి అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి వైసిపి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అనిత దీప్తి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. చమర్తి జగన్మోహన్ రాజు, అనిత దీప్తి మాట్లాడుతూ వైసీపీ వారు కులాల మధ్య చిచ్చు పెట్టి చలి కాచుకోవాలనుకుంటున్నార న్నారు. వైసిపికి రాజ్యాంగం అంటే గౌరవం లేదని, రాజ్యాంగ నిర్మాతపై ప్రేమ లేదని, అంబేద్కర్ను కూడా తమ స్వార్థం కోసం దహనం చేస్తున్నారని విమర్శించారు. ఓట్ల కోసం దేనికైనా దిగజారే తత్వం వైసీపీ నాయకులదని, ప్రజలు బుద్ధి చెప్పి11 సీట్లు ఇచ్చినా రాష్ట్రం లో అశాంతి నెలకొల్పేందుకు భారీగా కుట్రలు పన్నుతున్నారన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తాము దేనికైనా సిద్ధమని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందుతూ ఉంటే ఓర్వలేక కుట్రలు పన్నుతున్నారని, అంబేద్కర్ కు నిప్పు పెట్టిన వారికి, పెట్టించిన వాటికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఓట్ల కోసం దళితులను వాడుకోవడం కాదని, వారి జీవితాలు మార్చడం కోసం పనిచేయాలని హితవు పలికారు. రాజంపేట టిడిపి మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, రామమోహన్, తెలుగు యువత నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థ పరిధిలోని అక్కాయపల్లి, చెమ్ముమీయపేట, సాయిపేట, బెల్లంమండి, మాసాపేట, గౌస్ నగర్, శంకరాపురం, ప్రకాష్ నగర్, సరోజినీ నగర్, ఓం శాంతి నగర్ మరియు చిన్నచౌక్ ప్రాంతాలకు (2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 27, 28, 32, 33, 34, 35, 36, 37, 38, 39, 40, 41, 42, 43, 44, 46, 47) వార్డులకు త్రాగునీటి సరఫరా చేస్తున్న బండికనుమ వాటర్స్ ర్బ్ గల జి.ఎల్.బి.ఆర్ శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించనున్నందున, 11-10-2025 అనగా (శనివారం) రోజున త్రాగునీటి సరఫరాలో తాత్కాలిక అంతరాయం కలుగునున్నది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నాము. అందువలన పై పేర్కొన్న ప్రాంతాల ప్రజలు ఈ విషయాన్ని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకుని నీటిని పొదుపుగా వాడుకొనవలెనని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

కడప.. బెంగుళూరు రైల్వే లైన్ నిర్మాణానికి మోక్షం ఎప్పుడో..

విశాలాంధ్ర-పులివెందుల: కడప-బెంగుళూరు రైల్వే లైన్ నిర్మాణానికి మోక్షం ఎప్పుడని సామాజిక విశ్లేషకులు సదా ఓబులరెడ్డి ప్రశ్నించారు. ఆయన మాట్లాడుతూ 2004-09 లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రైల్వేలైన్ను మంజూరు చేసిందన్నారు. అయితే పెండ్లిమర్రి దగ్గర పనులు ఆగిపోయాయని,. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. రైతులు వర్తకులకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చే రైల్వే లైన్ నిర్మాణం పునరుద్ధరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కడప జిల్లాకే కాక ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు జిల్లాకు కూడా ఈ రైల్వేలైన్ ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. కడప రాయచోటి .తంబళ్లపల్లె మదనపల్లి నియోజక వర్గాల గుండా పోయే రైల్వే లైన్ నిర్మాణం వలన వ్యవసాయదారులకు వ్యాపారులకు లబ్ధి చేకూరుతుందన్నారు. 16న కర్నూలు జిల్లా పర్యటనకు వస్తున్న ప్రధాన మంత్రి దృష్టికి కడప చిత్తూరు జిల్లాల ప్రజాప్రతినిధులు తీసుకు వెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మొక్కల పెంపకం భవిష్యత్ తరాలకు సంరక్షణ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని స్థానిక విరాట్ నగర్ గ్రామంలోని పోస్టు ఆఫీస్ కార్యాలయ ప్రాంగణంలో శ్రీ యోగి వేమన యూనివర్సిటీ అనుబంధ సంస్థ కళాశాల అయిన శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ స్పెషల్ క్యాంప్లో భాగంగా గురువారం బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని సోమిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని విరాట్ నగర్ గ్రామంలో ఉన్న పోస్టు ఆఫీస్ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటి వాటి పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ మాధవ రెడ్డి మరియు ఎస్.కె వల్లి వారి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గూడూరు కిరణ్ పర్యవేక్షణలో కళాశాల సిబ్బంది, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్ధిని, విద్యార్థులు అందరూ పాల్గొని మొక్కలు, చెట్ల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు కామర్స్ లెక్చరర్ జగన్, మ్యాథ్స్ లెక్చరర్ శారద, బాటనీ లెక్చరర్ బాల సుబ్బయ్య, పోస్టుఆఫీస్ సిబ్బంది సబ్ పోస్టుమాస్టర్ సత్యబాబు, పోస్టు మ్యాన్ పండిట్ పోలయ్య నాయుడు, రమణ,రామదాస్ నాయక్, మల్లేపల్లి ఈడీఎంసీ నాగేశ్వరి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అందరూ తమ కళ్లను ప్రేమించుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: "సర్వేంద్రియాణాం నయనం ప్రధానం" అంటే అన్ని జ్ఞానేంద్రియాలలో కన్ను (నయనం) అత్యంత ముఖ్యమైనదని, ఈ ప్రపంచాన్ని చూడటానికి, అందాన్ని ఆస్వాదించడానికి, జ్ఞానాన్ని సంపాదించడానికి సహాయపడుతుందని, దీనివల్ల ఇతర ఇంద్రియాల కంటే కన్ను ప్రధానమైనదిగా పరిగణించబడుతుందని ప్రముఖ చిత్రకారుడు జైనుల్లా ఆబేద్దీన్ బాష, అలియాస్ అభినయ్ అన్నారు. ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ రెండో గురువారం జరుపుకుంటారు. దృష్టిలోపం, అంధత్వాన్ని నివారించడానికి ఉద్దేశించి ఈ దినోత్సవం కంటి ఆరోగ్యంగురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రపంచ దృష్టి దినోత్సవ సందర్భంగా అభినయ్ నుంచి మరో అద్భుతమైన చిత్రం గురువారం జాలువారింది. ఈ పెయింటింగ్ నీ విలేకరులకు పరిచయం చేసిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దృష్టి లోపం, అంతత్వాన్ని నివారించడానికి ప్రజలు తమ కళ్లను ప్రేమించుకోవాలని ప్రోత్సహించే ఉద్దేశంతో వేసిన పెయింటింగ్ అని ఆయన చెప్పారు. ఆయన మాట్లాడుతూ మనం సంపాదించే జ్ఞానంలో సుమారు 80% దృష్టి ద్వారానే వస్తుంది. ఇతర ఇంద్రియాలకు తోడ్పడుతుంది. కన్ను దృష్టి లేకుండా, వినికిడి, రుచి, వాసన వంటి ఇతర ఇంద్రియాల ద్వారా వచ్చే సమాచారాన్ని వేరు చేయడం కష్టమవుతుంది. ప్రపంచాన్ని ఆస్వాదించడానికి: అందమైన ప్రపంచాన్ని చూడటానికి, ప్రకృతి అందాలను ఆస్వాదించడానికి కళ్లే కీలకం. ఈ సామెత కంటికి ఉన్న ప్రాముఖ్యతను, మానవ జీవితంలో దాని పాత్రను తెలియజేస్తుందని అన్నారు.

సంక్షిప్త వార్తలు

ఎల్వీపీఈఐలో ప్రత్యేక నేత్ర సంరక్షణ

విశాలాంధ్ర-కడప: ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య శాలలో వయో వృద్ధుల నేత్ర సంరక్షణలో భాగంగా అత్యాధునిక నేత్ర వైద్య సేవలు అందిస్తున్నట్లు వృద్ధుల నేత్ర సంరక్షణ విభా గాధిపతి డాక్టర్ అవినాష్ పతేంగే తెలిపారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం పురస్కరిం చుకుని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ప్రాం గణంలో ఈనెల 1వ తేదీ నుంచి నిర్వహి స్తున్న ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ అవగాహన కార్యక్రమాల ముగింపు సదస్సు గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కడపలోని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల వైయస్ రాజశేఖర్ రెడ్డి క్యాంపస్‌తో పాటు తమ ఎల్వీపీఈఐ ఇతర క్యాంపస్‌లలో కూడా ఎల్డర్లీ ఐ కేర్ సెంటర్స్ (ప్రత్యేక వృద్ధుల నేత్ర సంరక్షా కేంద్రాలు) అందుబాటులో ఉన్నాయన్నారు. ఇవి వృద్ధాప్యంలో వచ్చే నేత్ర సమస్యల పట్ల అవగాహన కల్పించి చికిత్సలు అందిస్తాయన్నారు. ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సంప్రదాయ నేత్ర సంరక్షణను మించి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇంటగ్రేటెడ్ కేర్ ఫర్ ఓల్డర్ పీపుల్ (ఐసీఓపీఈ) అంది పుచ్చుకుని నేత్ర సంరక్షణలో సమగ్రతను సాధించిందని గుర్తు చేశారు.

మండల కేంద్రంలో మద్యం షాపు - గ్రామంలో బెల్ట్ షాపు

- బెల్ట్ షాప్ యజమానిపై కేసు నమోదు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలంలోని రాచవాండ్లపల్లిలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి జయన్న అనే వ్యక్తి దగ్గర నుండి 15 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. కొసమెరుపు ఏంటంటే మండలంలో మద్యం షాపు నిర్వహిస్తూ గ్రామాలకు మద్యాన్ని తరలిస్తూ బెల్ట్ షాపులను ఏర్పాటుచేసి మద్యాన్ని విక్రయించి సొమ్ము చేసుకుంటూ చలామణి అవుతున్నారన్న సమాచారంతో సోదరులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు వీరితోపాటు పలు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించామని జయన్న పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలియజేశారు.

చిన్నచౌకు పరిధిలో విస్తృతంగా తనిఖీలు

విశాలాంధ్ర-కడప: జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డిఎస్పి ఎ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చిన్నచౌకు పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆర్టీసీ బస్సు స్టాండ్‌లో ప్రయాణికుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుమానితులను విచారించి ఆరా తీశారు. అంబేద్కర్ సర్కిల్, వై.జంక్షన్, అప్సర సర్కిల్ ప్రాంతాల్లో వాహనాలను, బస్సులను తనిఖీ చేశారు. బస్‌స్టాండ్ ఆవరణలోని పార్సిల్ కేంద్రంలో అణువణువూ తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీల్లో చిన్నచౌకు సి.ఐ ఓబులేసు, ఎస్.ఐలు రాజరాజేశ్వర రెడ్డి, రవి కుమార్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం

- మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలో గురువారం జిల్లా వైఎస్సార్సిపి విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన వైఎస్ ఆర్సిపి కార్యాలయం నందు జరిగింది. ముఖ్య అతిథిగా చిత్తూరు వైఎస్ఆర్సిపి రాష్ట్ర పరిశీలకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కూట మి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక అవినీతి డబ్బే ధ్యేయంగా పనిచేస్తున్నారని, రైతులకు పంటలకు కావలసిన కనీస గిట్టుబాటు ధరను కల్పించలేదని ఎరువులను అందించలేదని రైతులు వ్యవసాయం చేయడానికి కూడా భయపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం నకిలీ మద్యాన్ని తయారుచేసి రాష్ట్రం లోని ప్రజల యొక్క ఆరోగ్యాన్ని బలిగొంటుందని ఆయన పేర్కొన్నారు. నకిలీ మద్యంలో తయారు చేసే దళారుల మధ్య తలెత్తిన వివాదాలవలనే ఈ నకిలీ మద్య స్కాం అనేది బయటకు వచ్చింది. దానిని అధికారులు 42 మందిని గుర్తిస్తే 12 మందిని చెప్పడం ఈ చర్యల వలన ఎవరి పాత్ర ఎంత ఉంది అనేది తేటతెల్లమవుతుంది. ములకలచెరువులో నకిలీ లిక్కర్ స్కాంలో నిజమైన నిందితులను అరెస్ట్ చేయకుండా అధికారులను శిక్షించడం ఎంతవరకు కరెక్ట్, త్వరలోనే అందరి పాపాలు పండుతాయని పేర్కొన్నారు. ఈరోజు జగన్ పర్యటన ఎంత అద్భుతంగా జరిగిందని పోలీసులు అడుగడుగున ప్రజలను అడ్డుకోవడం చాలా దుర్మార్గమని అన్నారు. ఒక ప్రక్క వర్షం కురుస్తుంది అయినా సరే ప్రజలు వారి అభిమానాన్ని వైఎస్ఆర్ సీపీకి జగన్ మోహన్ రెడ్డికి అందించాలని దీని ద్వారా ప్రజలు ప్రభుత్వంపై ఎంత విరక్తి చెందిందిద న్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి, సురేష్ బాబు, అంజద్ భాష, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఎమ్మెల్సీ రామ చంద్రారెడ్డి, రామ సుబ్బారెడ్డి, రమేష్ యాదవ్, రఘురాం రెడ్డి ,రాచమల్ల శివప్రసాద్ రెడ్డి ఎత్తున పాల్గొన్నారు.

రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలో కలపాలని దీక్ష

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని 12 తారీఖున టోల్ గేట్ గాంధీ విగ్రహం వద్ద దీక్ష చేపడుతున్నామని గౌరవ డాక్టర్ బి సుదర్శన్ శర్మ పేర్కొన్నారు. రైల్వేకోడూరు ను తిరుపతి జిల్లాలో కలపని పక్షంలో రాజంపేట ను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు. రాయచోటికి పోయిరా వాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ప్రభుత్వం ఏదోఒక నిర్ణయం ప్రకటిం చాలన్నారు.

ప్రకృతి అందాలను చూడాలంటే దృష్టి ఎంతో ముఖ్యం

విశాలాంధ్ర-పులివెందుల: ప్రకృతిలో అందాలను చూడాలంటే దృష్టి ఎంతో ముఖ్యమని నగరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్నేహప్రత్యూష అన్నారు. ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ యూనిట్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రంల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం మీ కళ్ళను ప్రేమించండి అనే అంశం పై కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ సృష్టి లోని అందాలను చూడాలంటే దృష్టి ముఖ్యం కావున ఆ దృష్టి ని కాపాడుకోవడానికి మీ కళ్ళను ప్రేమించాలని, తద్వారా దృష్టి లోపం రాకుండా ఆకు కూరలు, గుడ్లు,చేపలు లాంటి సరైన పౌష్టికాహారం తీసుకోంటూ మనిషి బ్రతికి ఉన్నంతవరకు కళ్ళను కాపాడుకోవాలని మనిషి మరణానంతరం కూడా మన కళ్ళు బ్రతికి ఉండాలంటే నేత్రదానం చేయాలన్నారు. ఒక మనిషి మరణం తరువాత నేత్రదానం చేయడం ద్వారా అంధత్వం తో ఉన్న ఇద్దరు అంధులకు చూపు ఇవ్వవచ్చు అన్నారు. ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని దానాలకన్నా నేత్రదానం ఎంతో పుణ్యకార్యం అని ఈ నేత్రదానానికి ప్రతి కుటుంబం అవగాహనా కలిగి దృష్టి లోపం లేని సమాజం నిర్మిద్దామని, నేత్రదానాన్ని ప్రోత్సహించాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ బాలనారాయణ మాట్లాడుతూ మనిషి శరీరంలోని ప్రతి అవయవం చాలా ముఖ్యమైనవి అందులో నేత్రాల ప్రాధాన్యత ప్రధానమైనది అని వాటిని సంరక్షించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణం తరువాత కూడా ఈ సృష్టిని చూడాలి అంటే బ్రతికి ఉండగా దృష్టిని కాపాడుకోవాలని, అలాగే కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు వయసు తో సంబంధం లేకుండా ఎవరు మరణించిన నేత్రదానం చేసేందుకు అర్హులేనని మరణించిన వ్యక్తి కేవలం కుటుంబ సభ్యుల అంగీకారం ఉంటే చాలు కావున నేత్రదానానికి అంగీకరించి 9966509364కి సమాచారం అందించి నేత్రదానాన్ని ప్రోత్సహించాలన్నారు. అనంతరం నేత్రదానం నినాదాల పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 ప్రోగ్రామ్ అధికారులు శ్రీనిత, శ్రీనివాసులు, సభ్యులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలపై అవగాహన

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వలన సామాన్య ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని డాక్టర్ బ్రహ్మకుమారి పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశాల మేరకు డిఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీనరసయ్య అధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీ స్లాబ్ లను తగ్గించిందన్నారు.ఏపి గ్రీన్ అండ్ బ్యూటిఫి కేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పులెల రమేష్ బాబు మాట్లాడుతూ సామాన్య ప్రజల ఆర్థిక శ్రేయస్సు, వ్యాపారాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిందన్నారు. జీఎస్టీ 2.0తో రైతులకు ఊరట లభించిందన్నారు. నిత్యం వాడే పాలపై 5 శాతం ఉన్న జీఎస్టీ ని జీరో చేసిందన్నారు.హెల్త్ సూపర్‌వైజర్ బాలకృష్ణంరాజు మాట్లాడుతూ అన్నిరకాల మందులపై జీఎస్టీ 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందన్నారు.కోడూరు, శెట్టిగుంట, తంబిళ్లపల్లి పిహెసి పరిధిలో, 23 గ్రామ సచివాలయాల పరిధిలో జీఎస్టీ పై అవగాహన నిర్వహించామన్నారు. డాక్టర్ సాయికుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ జిల్లా జట్టులో సుండుపల్లె బాలిక

- ఎంపిక పోటీలలో సత్తా చాటిన పల్లవి

విశాలాంధ్ర-సుండుపల్లె: ఉమ్మడి కడప జిల్లా హ్యాండ్ బాల్ జట్టులో సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి పల్లవికి చోటు దక్కించుకుంది. గురువారం వైఎస్సార్ కడప జిల్లాలోని గండి గురుకుల పాఠశాలలో ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 19విభాగంలో హ్యాండ్ బాల్ ఉమ్మడి కడప జిల్లా జట్టు ఎంపికలో భాగంగా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సుండుపల్లె ఉన్నత పాఠశాలకు చెందిన పల్లవి,అహానాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లవి హ్యాండ్ బాల్ టోర్నమెంట్ లో జిల్లాలోని ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులతో పోటాపోటీగా ఆడి తన సత్తా చాటి సెలెక్టర్ల దృష్టిలో స్థానం సాధించింది. దీంతో జట్టు ఎంపికలో పల్లవికి సెలెక్టర్లు స్థానం కల్పించినట్లు సుండు పల్లె ఉన్నత పాఠశాల పి డి రాధారాణి తెలిపారు. జిల్లా జట్టు ఎంపికలలో ఎస్ జి ఎఫ్ అండర్ 19 సెక్రటరీ చంద్రమోహన్ రాజు, సెలెక్టర్ లు రవి, గోవర్ధన్ రెడ్డి, బాబు, వివిధ పాఠశాలల పిడిలు, విజయప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

విశాలాంధ్ర-కడప వైవీయూ: పరిసరాల శుభ్రతతో ఆరోగ్యకర వాతావరణంలో విద్యాభ్యాసం సాధ్యమవుతుందని జాతీయ సేవ పథకం యూనిట్-9 పీవో డా. కె. శ్రీనివాసరావు అన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా, విశ్వవిద్యాలయ న్యూ ఆర్ట్స్ బ్లాక్ పరిధిలో గురువారం నిర్వహించిన శుభ్రత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. డా కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశుభ్రతకు విద్యార్థులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విశ్వవిద్యాలయాన్ని శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. పరిశుభ్రత అనేది అభివృద్ధికి బాటలు వేస్తుందని తెలిపారు. వాలంటీర్లతో కలిసి పిచ్చి మొక్కలను తొలగించడం, ప్లాస్టిక్ కవర్లు, వేస్ట్ పేపర్లను తొలగించడం, చెట్లకు నీరు పోయడం వంటి పర్యావరణ శుభ్రత పనులు చేశారు. అధ్యాపకులు నారాయణ రెడ్డి, పలువురు వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్‌కు దిగితే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర-మైలవరం: ఫ్యాక్షన్ కు దిగితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జమ్మలమడుగు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం రాత్రి మండలంలోని దొడియం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి గొడవలు లేకుండ ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కాబట్టి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. బుబుసానిపల్లె గ్రామంలో మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ గొడవలకు దిగితే రౌడీ షీట్ ఓపెన్ చేసి జైలుకు కూడా పంపడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనాల నూతన చట్ట ప్రకారం జరిమానాలు అధికంగా ఉన్నాయని వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు. తప్పకుండ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని అలాగే వాహన పత్రాలు ఉండాలని లేకుంటే జరిమానా భారీ స్థాయిలో ఉంటుందని పేర్కొన్నారు.

ప్రభుత్వ భూములను విక్రయిస్తున్నా పట్టించుకోని అధికారులు: సిపిఐ

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని చిన్న ఓరం పాడు గ్రామ పంచాయతీ పరిధిలో 1908/3 సర్వే నెంబర్ లో కోట్ల రూపాయలు విలువ చేసే 10ఎకరాలు ప్రభుత్వ భూమి ఖద్దరు బాబులు విక్రయిస్తుంటే సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని గురువారం డిప్యూటీ తహశీల్దార్ శిద్దేశ్వరకు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి జయరామయ్య, ఓబులవారిపల్లి సిపిఐ మండల కార్యదర్శి నాగమ్మ తదితరులు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఇప్పటికే 7 ఎకరాలు అమ్మేశారన్నారు. రెవిన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు. ప్రభుత్వ భూములను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖద్దరు బాబులు విక్రయించిన భూమిని స్వాధీనం చేసుకుని నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని మొత్తం 10 ఎకరాలను అధికారులు స్వాధీనం చేసుకోకపోతే తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

టిడిపి నేతల చేతుల్లోకి ఎస్సీ భూములు

22 ఏ కింద భూములను ఎలా రిజిస్టర్ చేస్తారని నిలదీత

వైసిపి మండలాధ్యక్షురాలు నక్కా రమాదేవి

విశాలాంధ్ర- మదనపల్లె : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15 నెలల్లో టిడిపి నాయకులు చక్రం తిప్పి ఎస్సీ భూములను హస్తగతం చేసుకున్నారని, నిషేధం లో ఉన్న 22ఏ భూములను రిజిస్టర్ చేయించుకుని దర్జాగా తమ ఖాతాలో వేసుకున్నారని కురబలకోట మండల వైసీపీ మహిళా అధ్యక్షురాలు నక్కా రమాదేవి ఆరోపించారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వైసిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ కురబలకోట మండలం, ముదివేడు సమీపంలో కడప క్రాస్ నందు 389/1ఎ, 389/1బి నందు ఎస్సీలకు 6.33 ఎకరాల భూమి ఉందన్నారు. 1977 యాక్ట్ ప్రకారం ఎస్సీ భూములను ఇతరులు కొనడం, అనుభవించడం, విక్రయించేందుకు వీలులేదని చట్టం చెబుతోందన్నారు. అయితే ఎస్సీలకు చెందిన భూములు 22ఏ కింద ఉన్నప్పటికీ తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరపల్లి జయచంద్ర రెడ్డి పిఎ రాజేష్ పేరు మీద, రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బంధవు సురేందర్ రెడ్డి పేరు మీద ఈ ఎస్సీ భూములు ఈ ఏడాది జూలై 25న రిజిస్టర్ చేయబడ్డాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా సమగ్ర విచారణ జరిపి ఎస్సీ ల భూములను అప్పనంగా కొట్టేసిన వారిపై చర్యలు తీసుకొని తిరిగి వారికి ఆ భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కురబలకోట ఎంపీపీ భూదేవి, ఎంపీటీసీ ఆనంద్ రెడ్డి, వైసీపీ నాయకులు రెడ్డి కుమారి, ఉమాపతి, వసంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్లలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ లక్ష్మి, ప్రైవేట్ వైద్యులు డాక్టర్ షెనోయ్, డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, డాక్టర్ రమణారెడ్డి, డాక్టర్ రాజేశ్వరి, అలాగే సూపర్‌వైజర్ అధికారులు సరస్వతీ, రఘురామ్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సాదు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే కార్యక్రమమని పేర్కొన్నారు.

పాఠశాల విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలం మానవతా డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి మనవడు పుట్టినరోజు సందర్భంగా మండల ప్రాథమిక పాఠశాల టి సుండుపల్లిలో దాదాపు 120 మంది విద్యార్థులకు, మానవత కమిటీ సభ్యులకు చికెన్‌తో కూడిన చక్కని తిథి భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది రవి మనవడికి ఆ భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగజేయాలని ఆశీర్వదించారు.

నేషనల్ హైవే పనులను పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : మండలం పరిధిలో జరుగుతున్న నేషనల్ హైవే పనులను మల్లేపల్లి పరిధిలో జరుగుతున్న పనులను బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ పరిశీలించారు. బద్వేల్ డివిజన్ పరిధిలోనే నేషనల్ హైవే పనులతో జరుగుతున్న పనులను బ్రహ్మంగారిమఠం మండల పరిధిలో ఉన్న మల్లెపల్లె ముడమాల కేశపురం లింగాలదిన్నె పల్లె గ్రామాలలో భూములు కోల్పోయినరైతులకు న్యాయం జరగడంలేదని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తామని నేషనల్ హైవే యాజమాన్యంతో మాట్లాడి ప్రతి రైతుకు న్యాయం చేస్తాం కానీ హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో, బ్రహ్మంగారిమఠం తాహశీల్దార్, కార్తీక్ డిప్యూటీ తాహశీల్దార్, జాన్సన్, రీ సర్వే డిప్యూటీ తాహశీల్దార్ సాంబశివారెడ్డి వీఆర్వో ఆనంద్ సర్వేలు రైతులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం : భూత భవిష్యత్ వర్తమాన కాల జ్ఞానాన్ని రచించిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుండి ప్రతి నెల 9వ తేదీన మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రనికివచ్చే గర్భవతులకు బాలింతలకు వైద్య పరీక్షలకు వచ్చే వారి ఆకలి కడుపుతో వెళ్లకూడదని రాష్ట్రదేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు భోజన సదుపాయం అందజేస్తున్నట్లు మేనేజర్ ఈశ్వరయ్యాచారి తెలిపారు, ప్రభుత్వ వైద్యాధికారి సంపత్ కుమార్ మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు బ్రహ్మంగారి ఆలయం నుండి భోజన సదుపాయం ఏర్పాటు చేయడం మంచి సంతోష తగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నాం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మితిమీరిన బోధనేతర కార్యక్రమాల వల్ల టీచర్ల బోధనా సమయం వృధా అవుతోందని, విధ్యార్థులకు బోధనా సమయం నష్టపోతున్నందున రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు 10 వ తేది(నేటి) నుంచి బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నామని ప్రొద్దుటూరు మండల విధ్యాశాఖాధికారిణి బి.సావిత్రమ్మకు ఫ్యాప్టో నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో రాష్ట నాయకుడు ఎ.శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల హాజరు, విధ్యార్థుల హాజరు, పరీక్ష పత్రాల మూల్యాంకనం మినహా మరే ఇతర బోధనేతర కార్యక్రమాలను, విధ్యాశక్తి కార్యక్రమాన్ని, జియస్టీ లాంటి సీజనల్ సమావేశాలను నిర్వహించమని తెలియచేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో రాష్ట నాయకులు ఎ.శ్యామసుందర్ రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాసులు, ఫ్యాప్టో జిల్లా కో చైర్మెన్ శ్రీనివాసరెడ్డి, ఫ్యాప్టో నాయకులు సుబ్రమణ్యం, సలీమ్, సుబ్బారెడ్డి, భాషా, జి.సి.యం.రెడ్డి, రమణ, జి.వి.వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, శ్రీనివాసులు, సుబ్బరామయ్య, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ 27 న సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడికి ఏకగ్రీవ తీర్మానం

మాజీ శాసన మండలి సభ్యులు డాక్టర్ యం.గేయానంద్

విశాలాంధ్ర- మదనపల్లె : వైద్య సౌకర్యం పొందడం ప్రజల ప్రాథమిక హక్కు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని మాజీ శాసన మండలి సభ్యులు డాక్టర్ యం.గేయానంద్ తెలిపారు. పభుత్వ రంగంలోనే వైద్య విద్య, ప్రజారోగ్యం కొనసాగాలని కోరుతూ జనవిజ్ఞాన వేదిక, ప్రజారోగ్యవేదిక, భారత విద్యార్థి ఫెడరేషన్ సంయుక్త నిర్వహణలో మదనపల్లె పట్టణంలో ఒక ప్రైవేటు ఫంక్షన్ హాలులో గురువారం సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి పోతబోలు రెడ్డెప్ప, సిఐటీయు నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆఫ్రిద్, షామీర్, ఐద్వా నాయకులు భాగ్యమ్మ, రెడ్డి ప్రసన్న, అంగన్వాడీ యూనియన్ నాయకులు రాజేశ్వరి, మధురవాణి, ఆశా నాయకులు మల్లీశ్వరి, శంకరమ్మ తదితరులు పాల్గన్నారు.

అంబేడ్కర్ కలల పంట కాన్షీరామ్

విశాలాంధ్ర -మదనపల్లె: రాజ్యాంగం వాగ్దానం చేసిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం భారత పౌరులందరికీ అందుబాటు లోకి తెచ్చేందుకు, దేశంలో మెజారిటీ ప్రజలైన బహుజనులు పాలకులై, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలన్న రాజ్యాంగ శిల్పి అంబేడ్కర్ ఆకాంక్ష నెరవేర్చిన, అంబేడ్కర్ కలల పంట దాదాసాహెబ్ కాన్షీరామ్ అని, ఆయన 19వ వర్ధంతి కార్యక్రమంలో, విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ స్పష్టం చేశారు. కాన్షీరామ్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక బాస్ కార్యాలయంలో సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో వీసీకే మరియు బాస్ నాయకులు నీరుగట్టి రమణ, చాట్ల బయన్న, వై. గంగాధర్, సొన్నికంటి రెడ్డెప్ప, క్రాంతి, రవిశంకర్, విద్యార్థి నాయకులు పృథ్వీరాజ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ క్యాంపు ద్వారా పిచ్చి మొక్కలు తొలగింపు

విశాలాంధ్ర -వీరబల్లి : ప్రభుత్వ జూనియర్ కళాశాల వీరబల్లి నందు గురువారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా రెండవ రోజు దత్తత గ్రామమైన పెద్ద మాదిగ పల్లిలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా రెండవ రోజు దత్తత గ్రామమైన పెద్ద మాదిగ పల్లిలో ఎలిమెంటరీ స్కూల్ పరిసరాలలో పరిశుభ్రతంపరిశుభ్రతలో భాగంగా పిచ్చి మొక్కలను తొలగించడం చెత్తాచెదారాన్ని ఎరివేయడం మొక్కలకు పాదులు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 50 మంది, ఎన్ఎస్ఎస్ పిఓ భాస్కర్ జి రఘురామయ్య పాల్గొన్నారు.

మిట్స్ లో హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్

విశాలాంధ్ర -మదనపల్లె:మిట్స్‌లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం వారు ఐ సి స్టూడెంట్ చాప్టర్‌తో కలిసి ఐసి ఇంజిన్ డిస్మాంట్లింగ్ అండ్ అసెంబుల్‌పై ఒకరోజు హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఆ సంస్థ టెక్నికల్ ఆఫీసర్ ఏం. గంగాధర్ రిసోర్సు పర్సన్‌గా వ్యవహరించారు. ఈ వర్క్‌షాప్ విద్యార్థులు ఇంజిన్‌లను డిస్మాండిల్ చేయడం, అసెంబుల్ చేయడంలో హాండ్స్ ఆన్ అనుభవాన్ని పొందేందుకు వీలు కల్పించింది, యాంత్రిక వ్యవస్థలు,వాటి పనితీరుపై లోతైన అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ రిజ్వాన్‌పాల్గొన్నారు.

సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకుఅన్ని విలేజి హెల్త్ క్లినిక్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమం పై గురువారం సమావేశాలు ర్యాలీలు, అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమలో ప్రైవేట్ ఆస్పత్రులు డాక్టర్లు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి,డాక్టర్ దివ్య తేజ మరియు డాక్టర్ పద్మావతి డాక్టర్ వెంకట సుమన్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్.శ్రీనివాసులు డాక్టర్ శరత్చంద్ర,డాక్టర్ సౌమ్య డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.చంద్రావతి హెల్త్ సూపర్వైజర్ వెంకటమ్మ ఆరోగ్య సిబ్బంది విలేజి హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ హెల్త్ ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు హెల్త్ అసిస్టెంట్ వి జనార్దన్ రావు ఎస్ శ్రీరాములయ్య పాల్గొన్నారు.

జీఎస్టీ 2.0తో సామాన్య ప్రజలపై తగ్గిన భారం

విశాలాంధ్ర-మదనపల్లె : జీఎస్టీ 2.0లో భాగంగా ప్రజలకు ఉపయోగపడే నిత్యావసరాలు, గృహోపకరణాల వస్తువులపై జీఎస్టీ శాతాన్ని తగ్గించడంతో సామాన్యులపై భారం తగ్గిందని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి హర్షం వ్యక్తం చేశారు.గురువారం పంచాయతీ పరిధిలోని స్థానిక సచివాలయంలో ఉప సర్పంచ్ నాగరాజ,సచివాలయం,పంచాయతీ సిబ్బందితో కలిసి సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కరపత్రాలను ఆవిష్కరించారు.ఎవరైనా దుకాణదారులు పాత జిఎస్టికి వస్తువులు విక్రయిస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చునన్నారు.కావున జీఎస్టీపై ప్రజల అవగాహన పెంచుకొని డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు.

పాఠశాలల్లో విద్యేతర కార్యక్రమాల బహిష్కరణ

విశాలాంధ్ర-రామసముద్రం : ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం నుంచి విద్యేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు రామసముద్రం మండల విద్యాశాఖ అధికారికి మండల ఫ్యాప్టో నాయకత్వం గురువారం మెమరాండం అందజేశారు.రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు ఈనెల 10వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ బహిష్కరణ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు మండల ఫ్యాప్టో నాయకులు ఆయూబ్ ఖాన్, రమాదేవి తెలిపారు.ఇటీవల కాలంలో పాఠశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న కర్మయోగి. విద్యా శక్తి , సాస, జీఎస్టీ పై ప్రచారం, మూల్యాంకన బుక్ లెట్స్, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర,, రకరకాల యాప్స్ వంటి కార్యక్రమాల వల్ల పాఠశాలలో పిల్లలకు సరైన విద్య అందించలేక పోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఇకమీదట విద్య తప్ప మరే ఇతర కార్యక్రమాలను పాఠశాలల్లో అమలు చేయమని చెప్పారు.ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు విద్య బోధించడం తప్ప ఇతర కార్యక్రమాలు అమలు చేయరాదని డిమాండ్ చేశారు. విజయవాడలో జరిగిన ధర్నా కార్యక్రమంలో అన్ని సంఘాలు కలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఫ్యాప్టో నాయకులు నరసింహులు, కృష్ణమూర్తి, మహేష్ , వై నరసింహులు, పాల్గొన్నారు.

యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్

విశాలాంధ్ర-కడప వైవియు: యోగి వేమన విశ్వ విద్యాలయం ఉపకులపతిగా ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ నియమితులయ్యారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎంబీఏ విభాగ సీనియర్ ప్రొఫెసర బెల్లంకొండ రాజశేఖర్‌ను వైవీయూ వీసీగా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి జిఓఎంఎస్ నెంబర్ 93ను బుధవారం విడుదల చేసింది. ఈ ఏడాది మార్చి 17 నుంచి ఇప్పటివరకు విశ్వవిద్యాలయ ఇన్చార్జి వీసీగా ఆచార్య అల్లం శ్రీనివాసరావు కొనసాగుతూ వచ్చారు. తాజా నియామకంతో ఈయన రిలీవ్ కానుండగా నూతన వీసీ ఆచార్య రాజశేఖర్ త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఎంపీ మిదున్ రెడ్డికి బెయిల్.. మొక్కులు తీర్చుకున్న వీరభిమాని

విశాలాంధ్ర-పీలేరు: రాజంపేట పార్లమెంట్ యంగ్ స్టార్, ఎంపీ మిదున్ రెడ్డికీ బెయిల్ విడుదలపై కాణిపాకానికి వెళ్లి వైఎస్ఆర్ సీపీ మాజీ విద్యార్థి సంఘం నాయకుడు పూల కుమార్ స్వామివారిని దర్శించుకొని మొక్కు తీర్చుకొని గుండు కూడా గీయించుకున్న వీరభిమాని. ఈ సందర్బంగా కుమార్ మాట్లాడుతూ తమ నేత, పేదలపాలిట పెన్నిధి, మచ్చ లేని యువ నాయకుడు ఎంపీ. మిద్దున్ రెడ్డి కీ ఆ కాణిపాక వినాయక స్వామి ఆశీస్సులతో బెయిల్ పై విడుదల అయ్యారన్న ఆనందంతో తమ మొక్కుబడి చెల్లించుకోవడం జరిగిందని తెలిపారు.

స్వచ్ఛ వాల్మీకిపురంగా తీర్చిదిద్దుదాం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: మేజర్ పంచాయతీని స్వచ్ఛ వాల్మీకిపుర ముగా తీర్చిదిద్దుదామని ఎంపీడీవో మనోహర్ రాజు అన్నారు. గురువారం పట్టణంలోని హసనాఖాన్ వీధిలో జరిగిన స్వచ్ఛ వార్డు కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్మికులు పరిశుభ్రత కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని పంచాయతీ ఈవో రవీంద్రనాథ్ కలిసి ఎంపీడీవో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మేజర్ పంచాయతీ పరిధిలో పరిశుభ్రతతో పాటు పచ్చదనం పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ సేవింగ్స్‌తో ప్రజలకెంతో మేలు

విశాలాంధ్ర-గాలివీడు: సూపర్ జీఎస్టీ అమలుతో ప్రజలకెంతో మేలు చేకూరుతోందని ఎంపిడిఓ చంద్రమౌళీశ్వర్ అన్నారు. గురువారం మండలంలోని నూలివీడు గ్రామ పంచాయతీ పరిధిలో మెడికల్, ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ వలన వైద్య పరికరాలు, మందులపై జీఎస్టీ రేట్లు బాగా తగ్గాయని ఆరోగ్య బీమాకి కూడా జిఎస్టీ వలన ఆదా కలిగిందని ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మందులపై కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ వలన మధ్యతరగతి కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు ఎక్కువ ప్రయోజనం కలిగిందని తెలిపారు. అంతేగాక జీఎస్టీ తగ్గింపుతో నిత్యావసర సరుకులు,ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యవసాయ పరికరాల ధరలు చాలా తగ్గాయన్నారు. దీంతో ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్గుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది

- కుటీర పరిశ్రమ లాగా మద్యం తయారీ కేంద్రాలు
- మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్‌భాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మద్యం ఏరులై పారుతోందని ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్‌భాష అన్నారు. గురువారం నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం నివాస కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 54వేల బెల్ట్ షాప్ లను రద్దు చేశామని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పుణ్యమా అంటూ రాష్ట్రంలో మద్యం ఎరులై పారుతోందన్నారు. కుటీర పరిశ్రమ పేరిట నకిలీ మద్యం తయారీ.. మద్యానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అన్నారు. నాడు ఎన్టీఆర్ సంపూర్ణ మద్యపానం అమలు చేస్తే తిరిగి మద్యం విక్రయాలను ప్రారంభించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో వృద్ధి రేటు పెరగకపోవడానికి నకిలీ మద్యమే కారణం మొలకల చెరువులో నకిలీ మద్యం తయారు చేస్తే పట్టుకుంటే ఆ అధికారిణి ని సస్పెండ్ చేశారు. ఈ మద్యం షాపుల అవినీతిపై సీబీఐ తో విచారణ జరిపే దమ్ము దైర్యం చంద్రబాబు కు ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న కల్తీ మద్యం పై సిట్టింగ్ జడ్జి తో విచారణ చేపట్టాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, బసవరాజు, కె.బాబు, చాక్లెట్ గౌస్, అజ్మతుల్లా, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు నాగయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి మునిశేఖర్ రెడ్డి, నగర కార్యదర్శి మాస్టర్ అహ్మద్, నాయకులు కృష్ణ, వెంకటరావు, సలీం సాహెబ్, ఫజల్ పాల్గొన్నారు.

అన్నమాచార్యలో ఎన్‌సీసీ సెలక్షన్స్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: కడప రాయచోటి రోడ్డు ఉన్న అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల నందు ఎన్సిసి ఎన్రో ల్మెంట్ సెలక్షన్లు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల అధినేత చొప్ప గంగిరెడ్డి మాట్లాడుతూ ఎన్సిసి అనేది భారత సాయుధ దళాల అంతర్భాగంగా ఉంటుందని, దేశంలోని యువతను క్రమశిక్షణ, దేశభక్తి గల పౌరులుగా అభివృద్ధి ప్రముఖ పాత్ర పోషిస్తుందని, ఇండియన్ ఆర్మీ,నేవీ ఎయిర్ వింగుల్లో ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఇది ట్రై సర్వీసెస్ ఆర్గనైజేషన్ అన్నారు.అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్సిసి అనేది ఐక్యతకు క్రమశిక్షణకు నాంది అన్నారు. ఈ ఎంపిక పక్రియలో లెఫ్టినెంట్ కర్నల్ లలిత్ బాబు, సుబేదార్ అనిల్ కుమార్, రూపేంద్ర సింగ్ కళాశాల ఎన్సిసి సీటిఓ రాజేష్ పాల్గొన్నారు. ఎపికైన 37 మంది విద్యార్థులను అభినందించారు.

జిఎస్టిపై వైద్య సిబ్బందికి అవగాహన

విశాలాంధ్ర-రామాపురం: నాలుగు స్లాబ్లుగా ఉండే జిఎస్టిని కేంద్రం రెండు స్లాబ్లుగా పరిష్కరిచ్చిందని ఎంపీడీవో జాషువా డాక్టర్ వినోద్ కుమార్లు అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిఎస్టిపై గురువారం ఆరోగ్య సిబ్బందికి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు మందులపై జీరో శాతం జీఎస్టీ అమలులోకి తెచ్చింది అన్నారు రైతులకు మేలు చేసే పరికరాలపై 8 నుంచి 5% తగ్గించారన్నారు. రైతులయంత్రాలపై 12 శాతం ఉన్న జీఎస్టీని ఐదు శాతం తగ్గించడం జరిగిందన్నారు. అనంతరం డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులు మందుల షాపులకు వెళ్లేటప్పుడు జిఎస్టి శాతం మొదటి విధంగానే తగ్గించకుండా మందులు ఇస్తున్నారని దానికి జిఎస్టిని చూసుకొని కొనుగోలు చేసుకోవాలన్నారు. వ్యవసాయ విద్యారంగాలకు మేలు జరిగేలా జిఎస్టి తగ్గించారని ఎంపీడీవో అన్నారు. ఏ వస్తువులు అయినా నాణ్యంగా ఉంటే ఆర్థిక వ్యవస్థ బలప పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది. ప్రజలు పాల్గొన్నారు.

రాకేష్ కిషోర్‌ను కఠినంగా శిక్షించాలి

కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయజ్యోతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయిపై దాడి భారత రాజ్యాంగం పైన దాడి చేసిన మతోన్మాది అయిన న్యాయవాది రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షంచాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి డిమాండ్ చేశారు. గురువారం కడప ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయకుమార్ ఆధ్వర్యంలో వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ జ్యోతి మాట్లాడుతూ సుప్రీంకోర్టు జడ్జి పైన సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ బూటు విసిరి దాడి చేయడం దేశానికే సిగ్గుచేటు అని ఆమె పేర్కొన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు జడ్జి గవాయిపై జరిగిన దాడిని సుమోటో కేసుగా స్వీకరించి ప్రభుత్వం న్యాయవాది రాకేష్ కిషోర్ ను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్, ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అశోక్ కుమార్ రెడ్డి, మైనార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ జిఎస్‌టిపై అవగాహన

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: సూపర్ జిఎస్‌టి.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ఎర్రగుంట్ల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జిఎస్‌టి..2 ద్వారా ప్రజలకు చేకూరు ప్రయోజనాలను ఈ సందర్భంగా వైద్యులు వివరించారు. అంతకుముందు వీరు ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో పీహెచ్ సివైద్యులు డాక్టర్ సుబ్బారెడ్డి, అర్బన్ వైద్యులు డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి రవిశంకర్ రాజు, సూపర్వైజర్ ఓబులేసు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వై.యస్. జగన్‌ని కలిసిన గల్ఫ్ ప్రవాసాంధ్రులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్లోబల్. ఎన్ఆర్ఐ కన్వీనర్ ఏ.సాంబశివ రెడ్డి ఆధ్వర్యములో గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్‌తో కలిసి కువైట్ కో కన్వీనర్ కె.రమణ యాదవ్, కువైట్ అడ్వైజర్ అబూ తురాబ్ జనహృదయ నేత వై.యస్. జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా తాడేపల్లి పార్టీ ఆఫీసులో కలిశారు.

బహుజనుల రాజ్యాధికార దిక్సూచి మాన్యశ్రీ కాన్సీరామ్

విశాలాంధ్ర-పీలేరు: కాన్సీరామ్ 19 వర్ధంతిని పురష్కరిం చుకొని నేడు పీలేరు పట్టణంలో స్థానిక భారతీయ అంబేద్కర్ సేన కార్యాలయం నందు బాస్ నాయకులు గుండ్లూరు రవీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు కాన్సీరామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూలి 1934 మార్చి 15వ తేదీన పంజాబ్ రాష్ట్రం రోపాల్ జిల్లా, కావాస్ పూర్ గ్రామంలో హరి సింగ్, బిసన్ సింగ్ కౌర్ దంపతులకు జన్మించిన మాన్యశ్రీ కాన్సీరామ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పుట్టిన ఊరును కన్న తల్లిదండ్రులను వదిలి వచ్చి ఉత్తరప్రదేశ్ అది పెద్ద వైశాల్యం కలిగిన రాష్ట్రాన్ని ఎంచుకొని బహుజనలకు రాజ్యాధికారాన్ని అందించిన మహనీయుడు కాన్సీరామ్ అని వీరు కొనియాడారు. బహుజన సిద్ధాంతాన్ని కాన్సీరామ్ మార్గాన్ని ఎంచుకొని బహుజనులు రాజ్యాధికారం వైపు ప్రయాణించాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు యర్రబల్లి మల్లికార్జున గుండ్లూరు రవీంద్ర, దపెపల్లి ఆనంద, ముల్లంగి గురవయ్య, మూడే రమేష్ నాయక్, తరిగొండ ఆనంద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి రాష్ట్రంలో అరాచకాలు సృష్టించేందుకు చూస్తోంది

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చేందుకు వైసిపి చూస్తుందని ప్రజలు వీటిని గమనించి ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మన్సూర్ అలీఖాన్ అన్నారు. గురువారం ఆర్టిసి బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ సర్కిల్ వద్ద టిడిపి బిజెపి జనసేన ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవలంపేట వైకాపా సర్పంచ్ గోవిందయ్య వైకాపా పార్టీ కార్యకర్తలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి నిప్పు అంటించారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా దళిత వర్గాలలో ఉద్రిక్తతకు దారి తీసిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసిపి నాయకులు కుట్ర పన్నుతున్నారని అన్నారు. టిడిపి నగర అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ఇలాంటి నీచమైన, హేయమైన సంఘటనలని, వైసిపి నాయకులు తప్ప రాష్ట్రంలో మరే నాయకులు ఇటువంటి దుస్సహసానికి పాల్పడరని అన్నారు. నాయకులు రెడ్డయ్య యాదవ్, జియావుద్దీన్, శిలాస్, ముక్కర సుబ్బారెడ్డి, శంకర్, జయ కుమార్, కొమ్మలపాటి సుబ్బరాయుడు, ఒడిసి గల సుబ్బరాయుడు, చిన్న బాబు, జిలాని భాష, జనసేన నాయకులు తుంగ రమణయ్య, టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సేవింగ్స్‌పై ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-కడప: జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖధికారి ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ర్యాలీ, సమావేశం ఐ.ఎం.ఏ. హాల్‌లో జరిగినది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యాశాఖధికారి డాక్టర్ కె.నాగరాజు మాట్లాడుతూ జిఎస్‌టి 2.0 సంస్కరణలు పేదలకు మరింత అందుబాటులోకి వైద్య సేవలు, వ్యక్తి గత ఆరోగ్య భవిత భీమా పాలసీ ప్రీమియంపై 18 శాతం నుండి పన్ను పూర్తిగా తగ్గించారు. దీర్ఘకాలిక వ్యాధుల మందులపై, డైగ్నోస్టిక్ టెస్ట్ కిట్స్‌పై కూడా పన్ను పూర్తిగా తగ్గించారాని, ఈ సమాచారాన్ని ఆరోగ్యాసిబ్బంది ప్రజలకు తెలపాలని ప్రజలకు వ్యక్తి గత ఆరోగ్యభీమా గురించి అవగాహనా కల్పించాలని తెలిపారు. రాకేష్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ విలేజ్ లెవల్ లో ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు ప్రజలకు తెలపాలని కోరారు. జాయింట్ కమిషనర్ ఆఫ్ సేల్ టాక్స్, డాక్టర్ జమున, రాకేష్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ మునిసిపల్ కార్పొరేషన్, డాక్టర్ క్రాంతికుమార్ వేదాంత హాస్పిటల్ ఈ ర్యాలీని ఐఎంఏ హాల్ నుండి 7 రోడ్స్ సర్కిల్ వరకు జరిగింది. ప్రతిజ్ఞ కూడా చేసారు. ఈ ర్యాలీలో

పద్మావతి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ సేల్ టాక్స్ ఆఫీసర్, ఐఎంఏ అధ్యక్షుడు అవ్వారు అర్జున్, డాక్టర్ చంద్రశేఖరెడ్డి ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం, డాక్టర్. శశిభూషనరెడ్డి, డాక్టర్ ఉమామహేశకుమార్, డాక్టర్. రవిబాబు, డాక్టర్. ప్రవీణ్, డాక్టర్. వెంకటాచంద్రారెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్స్, హెల్త్ ఇన్సూరెన్స్ కాంపెనీస్, డెమో. భారతి, మనోరమ, మలేరియా అధికారి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా 'వైట్ కోట్స్ సెరమనీ'

విశాలాంధ్ర-కడప: ప్రభుత్వ వైద్య కళాశాల, రిమ్స్ కడపలో మేజర్ ఈవెంట్‌గా మెడికల్ విద్యార్థుల కోసం 'వైట్ కోట్స్ సెరమనీ' ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులకు వైట్ కోట్ వేడుకను విశిష్టంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వైద్య వృత్తి పట్ల తాము కలిగిన నిబద్ధతను వెల్లడిస్తూ, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఈ విద్యను ఎంచుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో సమాజానికి మేలు చేయాలన్న లక్ష్యంతో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం కళాశాల ప్రధానాచార్యులు డా. జమున మరియు సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులు డా.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. కార్యక్రమానికి వినాయకుడి పాటతో శుభారంభం చేశారు. విద్యార్థుల జీవితాల్లో ఇది ఒక ముఖ్యమైన మలుపుగా నిలుస్తుందని, వైద్యవృత్తిలో వారి ప్రయాణానికి ఇది బలమైన ప్రారంభం అవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఆచార్యులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

విశాలాంధ్ర-కడప: అధిక ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్న బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం నాడు స్థానిక పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కార్యాలయంలో సూపరిడెంట్ సీతారామక్రిష్ణకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైవైఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ ఖాజీపేట మండల పరిధిలో ఉన్న బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యాశాఖ ఆదేశాలను ధిక్కరిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని నర్సరీకి అడ్మిషన్ పొందాలంటే బుక్స్ యూనిఫామ్ కు 8 వేలు, ట్యూషన్ ఫీజు 25 వేలు, అడ్మిషన్ ఫీజు 10 వేల రూపాయలు కట్టాలంటూ అక్రమంగా బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల యాజమాన్యం వసూలు చేస్తున్నారని, 10వ తరగతికి 2 లక్షల రూపాయలు వరకు వివిధ రకాల ఫీజుల పేరిట వసూలు చేస్తున్నారని, పాఠశాలలో బుక్స్ యూనిఫామ్ అమ్మకూ దదని విద్యాశాఖ అధికారులు చెబుతున్నప్పటికీ వారి ఆదేశాలను పట్టించుకోకుండా బుక్స్, యూనిఫామ్ అమ్ముతున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించాలని ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైవైఫ్ నగర నాయకులు చంద్ర, కార్తిక్, సదాశివ, గురు ప్రసాద్ పాల్గొన్నారు.

బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నాం



విశాలాంధ్ర-కలసపాడు: ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్న బోధనేతర కార్యక్రమాలన్నింటినీ బహిష్కరిస్తున్నామని ఫ్యాప్టో రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి తెలిపారు. ఉపాధ్యాయ, విద్యారంగ, ఆర్థికపరమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ,ఫ్యాప్టో చేపట్టిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా గురువారం సాయంత్రం కలసపాడు మండల ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఎంఈఓలు పి.ఎం.ప్రేమ సాగర్, ఎస్.మస్తాన్ వలి లకు బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు మెమోరాండంను అందజేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులను కేవలం బోధనకే వినియోగిస్తామని చెప్పిన ప్రభుత్వ పెద్దలు ఈరోజు అనేక రకాల పనికిమాలిన బోధనేతర కార్యక్రమాలు ఉపాధ్యాయులపై, విద్యార్థులపై రుద్దుతూ బోధనకు దూరం చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలని సమస్యలను పరిష్కరించకపోతే ఫ్యాప్టో ఆధ్వర్యంలో భారీ ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు శేఖర్ బాబు, బాల జోజి, సత్యనారాయణ, వెంకటరెడ్డి, కిరణ్ కుమార్, బాల ఓబయ్య, ప్రసాదరెడ్డి శివారెడ్డి, కమాల్, శ్రీనివాసులు, రమాదేవి, గుల్జారబేగం తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్ కార్మికులను తొలగించవద్దని ఆర్‌సీపీ వినతి

విశాలాంధ్ర-కడప: రాష్ట్రంలోని జిల్లా కేంద్ర ఆస్పత్రులలో పరిశుభ్రతగా ఉంచడంలో, కడప సర్వజన ఆసుపత్రి ఒకటని, అంతటి కీర్తిని తెచ్చిపెట్టిన ఘనత రిమ్స్ కార్మికులకే దక్కుతుందని, అలాంటి కార్మికులను ఏ ఒక్కరిని ఉద్యోగాల నుండి తొలగించవద్దని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి కోరారు. గురువారం రిమ్స్ సూపరింటెండెంట్‌ను తన కార్యాలయం నందు కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రిమ్స్ నందు పనిచేస్తున్న వారిని తీసేయాల్సి వస్తే! పింఛన్లు మంజూరు చేయిస్తామని అమాయకులైన పేద ప్రజలను మోసం చేసి లక్షల రూపాయలను దోచేసిన గనులు ఇక్కడ పాతుకపోయారని, ఆర్‌సిపి అలాంటి వారిని గుర్తించి సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిన, ఎటువంటి చర్యలు లేవని, చేతనైతే వారిని తొలగించాలని కోరారు. రిమ్స్‌లో నూతనంగా పనిని దక్కించుకున్న గుత్తేదారుడు ఎం ఓ యు రాకముందే ఉన్న కార్మికులను తొలగించడం, కొత్త వారిని నియమించడం తదితర వాటిపై అధికారం చలాయిస్తున్నారని, పనిలో అజమాయిషి చూపిస్తున్నారని కార్మికులను తక్కువ చేసి చూస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. రానున్న రోజుల్లో సమస్యను జిల్లా కలెక్టర్ కు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి తెలియపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్సీపి రాష్ట్ర కార్యదర్శి సిద్ధరామయ్య, ఆర్‌సిపి నాయకులు విజయ్ కుమార్, రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు మానసిక ఆరోగ్యం ప్రధానం

విశాలాంధ్ర-వల్లూరు: విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు మానసిక ఆరోగ్యం ప్రధానమైనదని మెంటల్ అండ్ హెల్త్ కౌన్సిలర్ డాక్టర్ శిల్ప, డాక్టర్ నాగభూషణం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష రాష్ట్ర గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి, జిల్లా జిసిడిఓ రూతు, డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఛాయేంద్ర ఆదేశాల మేరకు వరల్డ్ మెంటల్ హెల్త్ వారోత్సవాలు భాగంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు సంపూర్ణ గా అభివృద్ధి చెందాలంటే మానసిక ఆరోగ్యం కూడా చాలా అవసరం అని అన్నారు. పిల్లల భవిష్యత్తుకి పేరెంట్స్, టీచర్స్ ది ముఖ్యమైన పాత్ర ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ లక్కిరెడ్డిపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో లక్కిరెడ్డిపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులుగా చరణ్, గణేష్‌లను ఉపాధ్యక్షులుగా రెడ్డి ప్రకాష్, తేజ, మణికంఠలను సహాయ కార్యదర్శులుగా వేణు, గంగాధర్, తరుణ్‌లను కోశాధికారిగా నవకుమార్‌ను ఎన్నుకోవడం జరిగింది.

బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నాం

విశాలాంధ్ర-మైదుకూరు: రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ విద్యా రంగంలో అవలంబిస్తున్న ప్రయోగాలను మరియు తిరోగమన విధానాలను వ్యతిరేకిస్తూ పాఠశాలల్లో పదవ తేదీ నుంచి కేవలం విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు పాఠ్యాంశాల బోధన తప్ప మరే ఇతర కార్యక్రమాలను పాఠశాలల్లో నిర్వహించబోమని అటువంటి బోధనేతర కార్యక్రమాలను అన్నీ బహిష్కరిస్తున్నట్లు ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ కూశెట్టి పాలకొండయ్య ఎస్టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్ తెలిపారు. రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు మైదుకూరు మండల విద్యాశాఖ అధికారి పద్మలత ని కలిసి ఫ్యాప్టో నేతలు మెమొరాండం సమర్పించారు. జూన్ నెల నుంచి యోగాంధ్ర పేరుతోనూ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ పెడుతున్న జిఎస్టి 2.0 పేరుతోనే మొక్కల పెంపకం, విద్యార్థుల వివరాలను ఆన్లైన్ చేయడం విద్యా కానుకలను విద్యార్థులకు అందజేయడం వాటి వివరాలను కూడా ఆన్లైన్ చేయాల్సి రావడం ఇవన్నీ ఉపాధ్యాయులకు బోధనకు ఆటంకంగా ఉన్న పరిస్థితుల్లో బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎఫ్ఏపిటిఓ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి యాపరాల వెంకట సుబ్బయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బి.కె.సురేష్, రీజియన్ కన్వీనర్ కె.వెంకటేశ్వర రాజు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రమణయ్య, బి.చెన్నకేశవ ప్రసాద్, ఎస్టియు సీనియర్ నాయకులు గంగారపు చంద్రశేఖర్, ఈనెపాటి ఈశ్వరయ్య, ఉండేల రవీంద్ర రెడ్డి,నారాయణ ప్రసాద్, సుబ్బరాయుడు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.త

చదువులతోపాటు ఆట పోటీలు కూడా ఎంతో ముఖ్యం

విశాలాంధ్ర-వీరబల్లి: విద్యార్థులకు చదువు లతో పాటు ఆటల పోటీలు కూడా ఎంతో ముఖ్యమని ఎంఈఓ కృష్ణయ్య అన్నారు గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన ఆట పోటీలలో భాగంగా మండలంలోని పెద్దివీడు. మట్లి. ఓదివీడు సానిపాయి సమర్ధి వాండ్లపల్లి ఉప్పరపల్లి వీరబల్లి గడికోట ప్రాంతాలలో ఉండే జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఈ ఆట పోటీలలో పాల్గొన్నారు అనంతరం ఎంఈఓ విద్యార్థులతో మాట్లాడుతూ మండల ఎస్ జి ఎఫ్ క్రీడాకారుల ఎంపిక. వీరబల్లి మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలో నుంచి దాదాపు 150 మంది విద్యార్థిని విద్యార్థులు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరబల్లి లో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. వాలీబాల్,కబడ్డీ, చెస్ మరియు యోగ క్రీడలు నిర్వహించడం జరిగింది ఎంపికైన విద్యార్థులు రాజంపేటలో జరిగే డివిజనల్ స్థాయి లో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొనవలసి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వరయ్య, మదన్ మోహన్ రెడ్డి, రవీంద్ర రాజు శేఖర, చిట్టిబాబు, ఉమాదేవి, పార్వతి మొదలగు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రాజును మర్యాదపూర్వకంగా కలిసిన త్రిసభ్య కమిటీ

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజును గురువారం మన్నూరు పిఏసిఎస్ త్రిసభ్య కమిటీ సభ్యులుగా నియమించినందుకు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చన్ని అందజేసి శాలవాతో ఘనంగా సన్మానించారు. అలాగే సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ తమపై నమ్మకంతో సభ్యులుగా నియమించినందుకు నమ్మకాన్ని వృధా చేయకుండా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మన్నూరు పిఏసిఎస్ చైర్మన్ ముల్లగూరి సుబ్రమణ్యం నాయుడు, డైరెక్టర్ సింగన పరుశురాం, డైరెక్టర్ బండారు రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

భార్య హత్య కేసులో భర్తకు కఠిన శిక్ష

విశాలాంధ్ర-రాయచోటి: భార్య హత్య కేసులో భర్తకు కఠిన శిక్ష విధిస్తూ కడప ఏడిజె కోర్టు న్యాయమూర్తి జిఎస్ రమేష్ కుమార్ తీర్పు చెప్పారు. లక్కిరెడ్డిపల్లె మండలం రౌతు బాబు(22) తన భార్య రౌతు సావిత్రిని (21) హత్య చేసిన కేసులో రాయచోటి డిఎస్పి పర్యవేక్షణలో దర్యాప్తు చేశారు. హత్య కేసు రుజువు కావడంతో రౌతు బాబుకు 7సంవత్సరాలు జైలు శిక్ష, 1.70లక్షల జరిమానా విధించారు. కేసులో న్యాయం సాధించడంలో పోలీసులు కీలకపాత్ర పోషించడంతో ప్రాసిక్యూషన్ బృందాన్ని అన్నమయ్య ఎస్పీ ధీరజ్ కునుబిల్లి అభినందించారు.

టీషర్ట్స్ పంపిణీ

విశాలాంధ్ర-వేంపల్లి: స్థానిక భవిత కేంద్రంలో గురువారం విద్యార్థులకు రూ.10వేలు విలువచేసే టీషర్ట్‌లు పంపిణీ చేశారు. ఎన్ఆర్ఐ సుభాష్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో-2 స్టాలిన్ మాట్లాడుతూ దాతల సహకారం మరువలేనిదన్నారు. చిన్నారులకు సేవ చేయడం దైవంతో సమానమన్నారు. వినోద్‌కుమార్, ఓబులేసు, ఈశ్వర్‌రెడ్డి, భవిత కేంద్రం సిబ్బంది యశోద, సుజాత తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవిని తరిమేద్దాం

విశాలాంధ్ర-పులివెందుల: సమష్టి కృషితో హెచ్ఐవిని తరిమేద్దామని సిడిఎస్ మేనేజరు వలి పిలుపునిచ్చారు. ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సొసైటీ ఆదేశాల మేరకు స్థానిక బాలికల పాఠశాలలో గురువారం హెచ్ఐవి నియంత్రణపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వలి మాట్లాడుతూ విద్యార్థి దశలో హెచ్ఐవి గురించి తెలుసుకోవడం ఎంతో మంచిదన్నారు. వ్యాధి వచ్చిన తర్వాత బాధపడే కంటే రాకముందే దానికి నివారణ ఒక్కటే మార్గమన్నారు. కార్యక్రమంలో ఏసీ గంగిరెడ్డి, శాంతి, మేరి, సిబిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

జీఎస్టీపై అవగాహన

విశాలాంధ్ర-వేంపల్లి: మండలంలోని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జీఎస్టీపై డాక్టర్ సులేమాన్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీఎస్టీ సంస్కరణలను డాక్టర్ వివరించారు. కార్యక్రమంలో హెచ్ఈవో షఫీన్నిసాబేగం, స్థలదాత పంగా సుబ్బరాయుడు, టిడిఇ నాయకుడు గంగిరెడ్డి, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో వైసీపీ విస్తృత స్థాయి సమావేశం

- ముఖ్య అతిధిగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి, మేడా - పెద్ద సంఖ్యలో పాల్గొన్న వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేట మండలం ఆకేపాడులో అన్నమయ్య జిల్లా వైసిపి విస్తృత స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి ఆద్వర్యంలో గురువారం ఆకేపాటి ఎస్టేట్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. పెద్దిరెడ్డి మాట్లాడుతూ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఇదే రీతిలో నియోజకవర్గ మండల స్థా

యి సమావేశాలు కూడా నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. సభలో సంస్థగతంగా పార్టీని బలోపేతం చేసుకునేందుకు కొత్త కమిటీలు ఏర్పాటు ప్రతి కార్యకర్తకు చేరువుగా పార్టీ విధివిధానాలపై తీర్మానం చేశారు. అనంతరం ఎంపీ మేడా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సమిష్టి కృషితో వైఎస్ఆర్సిపి పార్టీని మరింత బలోపేతం చేయాలని పార్టీలోని ప్రతి కార్యకర్త భాగస్వామి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, బడుగు బలహీన వర్గాల కుటుంబాల శ్రేయస్సు కోసం పరితపించే పార్టీ మన వైయస్సార్సీపి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ మేడా రఘునాథ రెడ్డి,రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మదనపల్లి మాజీ ఎమ్మెల్యే రామచంద్ర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి, కడప మాజీ మేయర్ సురేష్ బాబు, సుగవాసి బాల సుబ్రహ్మణ్యం, రాయ చోటి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీటీసీల నిధుల కోసం రగడ

- సర్వసభ్య సమావేశం మధ్యలో లేచి వెళ్లిన ఎంపీటీసీలు

విశాలాంధ్ర-సుండుపల్లె: ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం గొడవకు దిగడంతో సభ అర్ధాంతరంగా ఆగిపోయింది. మొదట ఎంపీపీ రాజమ్మ అధ్యక్షతన సమావేశం ప్రారంభమైంది. పంచాయతీరాజ్ ఏ.ఈ, వ్యవసాయ శాఖ ఏవో, ఉధ్యానవనశాఖ అదికారి ప్రసంగించిన అనంతరం మండల వైస్ ఎంపీపీ కదిరిచేని రెడ్డమ్మ ప్రసంగిస్తూ ఎంపీటీసీల రిజర్వేషన్ లేకుండా మండల అభివృద్ధి నిధులను పంచాయితీలకు కేటాయిస్తున్నారని, ఎంపీటీసీలకు ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వడం లేదని ఆగ్రహానికి వ్యక్తం చేశారు. మిగిలిన ఎంపిటిసిలు మాకు మండల గ్రాంట్ నుండి పనులు ఇవ్వరు బిల్లులు పెట్టరా ఇక మేమెందుకు మా గ్రామాలలో ఎంపీటీసీలుగా మాకు విలువ ఏముంటుందని ఆందోళనకు దిగారు. అనంతరం ఎంఎడీవో ఎవ్వరికి ఒక రూపాయి కూడా బిల్లు పెట్టను. మీ మీ గ్రామపంచాయతీల పరిధిలో పనులు చేయండి పనులు చేసిన వాటికి బిల్లులు చేసే బాధ్యత మీరు తీసుకుంటానని అన్నారు.గతంలో ఇష్టారాజ్యంగా రిజర్వేషన్ లు ఇచ్చేశారు.పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగం అయ్యాయని,కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నాలుగుసార్లు విచారణ జరిగిందని.కొంతమంది పనులు చేయకుండానే ఎం బుక్‌లు సిద్ధం చేసుకున్నారు. పనులు చే

శాము రిజర్వేషన్ ఉంది.మాకెందుకు బిల్లులు పెట్టరని ఒత్తిడి చేస్తున్నారని సమాధానం ఇచ్చారు.అయితే రాయవారం పంచాయతీకి సచివాలయం ప్రహరి గోడ నిర్మాణానికి 8 లక్షలు ఎలా కేటాయించారో సమాధానం చెప్పాలని పట్టుబడ్డారు. మండల రిజర్వేషన్ తీసుకొని అనుమతులు ఇచ్చానని, మీరు కూడా పనులు చేయండి చేసిన పనులు చూపించండి బిల్లులు పెడతామని ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఎంపీటీసీలు సభా భవనం నుండి వెళ్లిపోయారు. అనంతరం ఎంపీపీ వారిని బూజ్జగించే ప్రయత్నాలు చేశారు.అధికారులు అందరూ వెళ్ళిపోయిన తర్వాత తిరిగి ఎంపిటిసిలు సభా భవనానికి వచ్చారు. మొత్తానికి పనుల కోసం,నిధుల కోసం ఎంపీటీసీల ఆందోళన మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సమావేశంలో సమస్యలను ప్రస్తావించకుండానే ముగిసింది. మండల ప్రత్యేక అధికారి సురేష్ బాబు, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇర్ఫాన్ అహ్మద్,ఏవో మహబూబ్ బాషా,డిప్యూటీ రేంజర్ రమేష్ బాబు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నాం

- ఫ్యాప్టో చైర్మన్ ఇలియాస్ భాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ విద్యా రంగంలో అవలంబిస్తున్న ప్రయోగాలను మరియు తిరోగమన విధానాలను వ్యతిరేకిస్తూ పాఠశాలల్లో ఈనెల పదవ తేదీ నుంచి కేవలం విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పాఠ్యాంశాల బోధన తప్ప మరే ఇతర కార్యక్రమాలను పాఠశాలల్లో నిర్వహించబోమని అటువంటి బోధనేతర కార్యక్రమాలను అన్నీ బహిష్కరిస్తున్నట్లు ఫ్యాప్టో కడప జిల్లా చైర్మన్ ఇలియాస్ భాష సెక్రటరీ జనరల్ రాళ్లపల్లి అబ్దుల్లా తెలిపారు. రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు కడప జిల్లా పరిపాలనాధికారి విజయ్ కుమార్ గారికి, విద్యాశాఖ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ సి.వి రామకృష్ణ గార్లను కలిసి ఫ్యాప్టో నేతలు మెమొరాండం సమర్పించారు. జూన్ నెల నుంచి యోగాంధ్ర పేరుతోనూ, మెగా పేరెంట్ టీచర్ మీటింగ్, జిఎస్టి 2.0 పేరుతోనే మొక్కల పెంపకం, విద్యార్థుల వివరాలను ఆన్లైన్ చేయడం విద్యా

కానుకలను విద్యార్థులకు అందజేయడం ఇవన్నీ ఉపాధ్యాయులకు బోధనకు ఆటంకంగా నిలుస్తున్న పరిస్థితుల్లో ఉపాధ్యాయులను బోధనకు దూరంగా విసిరి వేయడాన్ని నిరసిస్తూ బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు ఆర్థికపరమైన సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రవీణ్ కిరణ్, జిల్లా నాయకులు మాదన విజయకుమార్, ఖాదర్ భాష, శ్యామలాదేవి, సుబ్బారెడ్డి, జ్యోతి రామచంద్రబాబు, జుబేర్ అహ్మద్, సాజిత్,తదితరులు పాల్గొన్నారు.

అంతరాయంలేని విద్యుత్‌ను అందించడమే ధ్యేయం

విశాలాంధ్ర-రాయచోటి: వినియోగదారులకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించడమే ధ్యేయమని విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ సురేందర్ నాయుడు పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని విద్యుత్ సర్కిల్ ఆఫీస్ గల ఎస్ఈ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. సురేంద్ర నాయుడు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలో సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే కొత్తగా సర్వీసులు తీసుకున్న విద్యుత్ వినియోగదారులకు ఎస్ఓపి నాన్స్ ప్రకారం సర్వీస్ కనెక్షన్లు మంజూరు చేయాలని ఆదేశించారు. అంతేగాక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా ముందుగానే అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయినచో త్వరితగతిన వాటిని పునరుద్ధ రించాలని

ఆదేశించారు. అలాగే అధిక లోడు ఉన్న ప్రాంతాలలో అడిషనల్ ట్రాన్స్ఫార్మర్స్ బిగించిలో ఓల్టేజీ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారులందరికీ పిఎం సూర్యఘర్ సోలార్ రూఫ్ టాప్ బిగించుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సూపరింటింగ్ ఇంజనీర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అన్నమయ్య సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అకౌంట్స్ స్టాఫ్ పాల్గొన్నారు.

రైల్వేకోడూరు అభివృద్ధికి బాబు, లోకేష్ అభయం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డికి అభయం ఇచ్చారు. బుధవారం విజయవాడలో చంద్రబాబు ను,లోకేష్ ను రూపానందరెడ్డి కలసి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకుపోయి వివరించారు.ప్రజా సంక్షేమానికి,సమగ్ర అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.పెండింగ్ సమస్యలు పరిష్కారం కోసం రూపానందరెడ్డి తపన పడుతూ చంద్రబాబు ను,లోకేష్‌ను వెంటపడి సాధిస్తున్నారు. ఓబులవారిపల్లి మండలం మంగంపేటలోని ఎపిఎండిసి స్కూల్ కు అదనపు బిల్డింగ్,

జూనియర్ కళాశాల, చిట్వేల్ మండలానికి ఎపిఎండిసి స్కూల్ మంజూరు చేయాలని లోకేష్ దృష్టికి తీసుకుపోయి వివరించారు. లోకేష్ సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం తీసుకువస్తున్నారని ఇలాగే కొనసాగించాలని చంద్రబాబు,లోకేష్ రూపానందరెడ్డి ని ప్రశంసించారు.జీఎస్టీ పై సమావేశాలు,ర్యాలీలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చారని అబినందించారు. సమన్వయంతో ముందుకు పోవాలని సూచించారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు

విశాలాంధ్ర-లింగాల: కడప జిల్లా పోరుమామిళ్లలో బుధవారం జరిగన సాఫ్ట్ బాల్ అండర్ 19 సెలక్షన్స్ విభాగంలో పార్నపల్లి హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న నాగ చైతన్య అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు అర్జున్ రెడ్డి, పిడి విక్టర్‌లు తెలిపారు.. వారు మాట్లాడుతూ ఈ నెలలో రైల్వే కోడూరులో జరగబోవు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో(పాల్గొంటారని తెలిపారు. వీరితోపాటు ఇదే పాఠశాల 9వ తరగతి చదువుతున్న ప్రేమ్, హరిహరన్ విద్యార్థులు సెప్టెంబర్ మాసంలో 16వ తేదీన కమలాపురం మండలం పెద్ద చెప్పలి హైస్కూల్లో జరిగిన జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ అండర్ 17 విభాగం బీచ్ వాలీబాల్ టోర్నమెంట్లో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్‌కు ఎంపిక కావడం జరిగినది.. వీరు కూ

డా ఇదే నెలలో బాపట్లలో జరగబోవు రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. వీరి ఎంపిక పట్ల హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు క్రీడాకారులను పీడీ విక్టర్ ను అభినందించారు